పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 171 ఆదివారం 5-4-2026 పేజీలు 12 వెల 5/-

# బాసరకు రూ.225 కోట్లు

**ఆలయ అభివృద్ధి పనుల కోసం మంజూరు**

**రేపు సీఎం చేతుల మీదుగా భూమిపూజ**

**రాష్ట్రంలోని ఆలయాల పరిసరాల్లో..ఇకపై తిరుమల తరహా నిబంధనలు**

**రాజకీయ పార్టీల సభలు, ప్రదర్శనలు, జెండాలు లేకుండా ఆధ్యాత్మికతకు పెద్దపీట**

**ఎంతటి వీఐపీలైనా ఆలయ ప్రాంగణంలోకి వాహనాలకు నో ఎంట్రీ: సీఎం రేవంత్‌రెడ్డి**

**ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష**

**హైదరాబాద్, ఏప్రిల్ 4 మీడియా టుడే**
బాసరలోని జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.225 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ అభివృద్ధి పనులకు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా భూమిపూజ నిర్వహించనున్నారు. పవిత్ర గోదావరి నదీ తీరాన ఉన్న బాసర అమ్మవారి క్షేత్రాన్ని నిత్యం వేలాది మంది భక్తులు వచ్చి దర్శించుకుంటారు. నిత్యం అక్షరాభ్యాసాలతో ఈ క్షేత్రం విరాజిల్లుతుంది. వసంత పంచమి, తదితర పవిత్ర రోజుల్లో ఇంకా ఎక్కువ మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తుంటారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా దర్శనానికి తరలివస్తారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలకు లక్షలాది మంది భక్తులు వస్తారని అంచనా.

అయితే ప్రస్తుతమున్న దేవాలయ ప్రాంగణం ఇరుకుగా ఉండటమే కాకుండా క్యూ కాంప్లెక్స్ సౌకర్యం లేకపోవడంతో భక్తులకు ఇబ్బందికరంగా మారింది. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించింది. సీఎం రేవంత్‌రెడ్డి శృంగేరి పీఠాధిపతుల ఆశీర్వాదం, అనుమతి తీసుకుని ఆలయ పునరుద్ధరణ పనులకు రూ.225 కోట్లు మంజూరు చేశారు.


**ఆలయాల ప్రాంగణాల్లో ఆధ్యాత్మికతకు పెద్దపీట..**
రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల పరిసరాల్లో తిరుమల తరహాలో నిబంధనలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీల సభలు, జెండాలు, ప్రదర్శనలు లేకుండా ఆధ్యాత్మికతకు పెద్దపీట వేయాలని సూచించారు. శనివారం బాసర జ్ఞాన సరస్వతి దేవాలయ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం



నిర్వహించారు. తొలుత బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. దీనిని పరిశీలించిన సీఎం.. పలు మార్పులు సూచించారు. సంప్రదాయాలు, శాస్త్రాలను పరిగణనలోకి తీసుకొని భక్తుల విశ్వాసాలకు పెద్దపీట వేస్తూ బాసర ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. భవిష్యత్ అవసరాలు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విశాలమైన రోడ్లు నిర్మించాలన్నారు. ఆలయ ప్రాంగణం భవిష్యత్‌లో భారీ వృక్షాలతో అలరారేలా అవసరమైన మొక్కలు నాటాలని సూచించారు. ఆలయం సమీపంలో హెల్త్ సెంటర్ నిర్మించాలని, పుష్కరాలు, ఇతర ఉత్సవాల రోజుల్లో అక్కడ తగిన సంఖ్యలో వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి భక్తులకు సేవలందించాలని అన్నారు. ఎంతటి ప్రముఖుల వాహనాలైనా ఆలయ ప్రాంగణం బయటే నిలిచిపోవాలని, ప్రాంగణంలోకి కేవలం విద్యుత్ వాహనాల (ఈవీ) ద్వారానే చేరుకునేలా చూడాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్ ప్రదేశంలో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలన్నారు. అభివృద్ధి పనుల సమయంలో ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పనుల నాణ్యతలో రాజీ పడితే సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు.

# ప్రధాని కలలు కంటున్నారు

**రెండు చోట్లా గెలుపు మాదే: మల్లికార్జున్ ఖర్గే**



**పుదుచ్చేరి:మీడియా టుడే** తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఎన్నికల్లో తమ విజయావకాశాలు చాలా బాగున్నాయని చెప్పారు. శనివారంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, ప్రజలు డీఎంకే, కాంగ్రెస్‌తో ఉన్నారని, బీజేపీతో కాదని అన్నారు.'కాంగ్రెస్, డీఎంకే కూటమి పాండిచ్చేరిలో గెలుపు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్‌దే ఎప్పుడూ విజయం. మా రికార్డు చాలా బాగుంది. ప్రధానమంత్రి కలలు కంటున్నారు. మేము మాత్రం కలగనడం లేదు. ప్రజలు మాతో ఉన్నారు, ప్రధాని మోదీతో కాదు. ఎన్నికల్లో మాకు విజయావకాశాలు పుష్కలంగా ఉన్నాయి' అని ఖర్గే చెప్పారు. దీనికి ముందు ఆయన పాండిచ్చేరిలో జరిగిన ప్రచార సభలో పాల్గొన్నారు. పుదుచ్చేరిలోని అధికార ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ (ఏఐఎన్ఆర్‌సీ), భాగస్వామ్య పార్టీ బీజేపీ కలిసి పుదుచ్చేరిని లూటీ చేసిందని ఖర్గే ఆరోపించారు. పుదుచ్చేరికి పూర్తి స్థాయి రాష్ట్ర హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'పుదుచ్చేరికి పూర్తి స్థాయ్ని హోదా ఇవ్వాలి. ఎందుకంటే ప్రభుత్వ ప్రక్రియలో లెఫ్టినెంట్ గవర్నర్ జోక్యం చేసుకుంటున్నారు. పుదుచ్చేరిలో 30 శాతం కమిషన్ వ్యవహారం నడుస్తోంది. ఎన్ఆర్, బీజేపీ కలిసి పుదుచ్చేరిని లూటీ చేస్తున్నారు. అన్నిచోట్లా అవినీతి జరుగుతోంది. అవినీతి అస్సలు లేదని మోదీ చెబుతున్నారే కానీ ప్రతీదీ లూటీ చేసి అదానీకి కట్టబెడుతున్నారు' అని ఖర్గే విమర్శించారు. పుదుచ్చేరిలో ఎన్ఆర్ బీజేపీ ప్రభుత్వం 450 లిక్కర్ షాపులు తెరవడాన్ని, డ్రగ్స్ కేసులు పెరగడాన్ని ఆయన ప్రశ్నించారు. పుదుచ్చేరిలో జరిగిన 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐఎన్ఆర్‌సీ 10 సీట్లు గెలుచుకుని ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. డీఎంకే 6 సీట్లు గెలుచుకుంది. బీజేపీ, కాంగ్రెస్ చెరో 6 సీట్లు దక్కించుకున్నాయి. 84.8 శాతం పోలింగ్ జరిగింది. దీనికి ముందు 2016 ఎన్నికల్లో కాంగ్రెస్ 15 సీట్లతో మెజారిటీ సాధించగా, ఏఐఎన్ఆర్‌సీ 8 సీట్లు, అన్నాడీఎంకే 4 సీట్లు, డీఎంకే 2 సీట్లు గెలుచుకున్నాయి. 83.6 శాతం పోలింగ్ నమోదైంది. కాగా, 2026 అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి. పుదుచ్చేరి ప్రస్తుతం అసెంబ్లీ గడువు జూన్ 15వ తేదీతో ముగియనుంది.

# కేరళలో ఎల్‌డీఎఫ్‌కు ఉద్వాసన

**బీజేపీ విజయం ఖాయం: మోదీ**

**తిరువనంతపురం:మీడియా టుడే** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్ల మున్సిపాలిటీలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో కూడా నిజం లేదని స్పష్టం చేశారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని



అన్నారు. ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ధి పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. సబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్‌డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# ఐదేళ్లు ప్రశాంతంగా జీవించాలంటే బీజేపీని ఐక్యంగా అడ్డుకోండి

**మమత పిలుపు**

**కోల్‌కతా మీడియా టుడే** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతాబెనర్జీ బీజేపీపై మరోసారి నిప్పులు చెరిగారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని కలిసికట్టుగా అడ్డుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. బీజేపీకి మతాలంటే గౌరవం లేదని, అంశాంతిని సృష్టించడం, మాల్దాలో స్థానికులను టార్గెట్ చేయడం, రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్రం ఏజెన్సీలను దుర్వినియోగపరచడం చేస్తోందని ఆరోపించారు. పశ్చిమబెంగాల్‌లోని మానిక్‌చక్‌లో శనివారంనాడు నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో మమతా బెనర్జీ మాట్లాడారు. 'రాబోయే ఐదేళ్లు మీరు ప్రశాంతంగా జీవించాలనుకుంటే బీజేపీని కలసికట్టుగా అడ్డుకోండి. దేశాన్ని బీజేపీ నాశనం చేసింది. వారికి ఏమతమన్నా గౌరవం లేదు. వాళ్లు చెప్పే మతాన్నే అందరిపై రుద్దుతారు. కాళీ మాతకు నైవేద్యంగా చేపలు, మాసం కూడా సమర్పిస్తుంటాం. మరి బీజేపీ ఏమతం గురించి బోధ చేయాలనుకుంటోంది. ముందు వాళ్లు బెంగాలీ సంస్కృతి గురించి అవగాహన చేసుకోవాలి' అని మమతాబెనర్జీ అన్నారు. బీజేపీ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడినా




రెచ్చిపోవద్దని మమత సూచించారు. 'వాళ్లు ఇబ్బందులు సృష్టించాలనుకుంటున్నారు. ప్రతి ఏరియా నుంచి 30 నుంచి 40 మందిని అరెస్టు చేస్తారు. మాల్దాలో ఇదే జరిగింది. అమాయక ప్రజలను అరెస్టు చేస్తున్నారు. మోటా భాయ్ చేతుల్లో ఎన్ఐఏ, సీబీఐ, ఈడీ, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ ఉన్నాయి. మోటా భాయ్ మనలను దొంగలని పిలుస్తుంటారు. సరిహద్దుల నుంచి వస్తున్న డబ్బు ఎక్కడికి పోతోంది? బెంగాలీ మాట్లాడే వారిని మీరు (బీజేపీ) చొరబాటుదారులను పిలుస్తున్నారు. నిజానికి మీరే పెద్ద చొరబాటుదారులు. ఎన్నికలప్పుడే ఇక్కడికి వచ్చి బలవంతంగా ఓట్లు రాబట్టుకునే చర్యలకు పాల్పడుతుంటారు' అని మమత విమర్శించారు.

**బీజేపీ-కాంగ్రెస్ మధ్య రహస్య అవగాహన**
ఏఐటీసీ మినహా ఏ ఒక్క పార్టీకి మద్దతు ఇవ్వవదని ప్రజలను మమతా బెనర్జీ కోరారు. రాష్ట్రంలో బీజేపీ-కాంగ్రెస్ మధ్య 'రహస్య అవగాహన' ఉందన్నారు. ఇది ఎన్ఆర్‌సీ అమలు, డిటెన్షన్ క్యాంపులకు దారితీస్తుందని హెచ్చరించారు. పౌరులను అలాంటి క్యాంపులకు పంపే ఎలాంటి చర్యలనైనా తమ ప్రభుత్వం అనుమతించేది లేదని స్పష్టం చేశారు. నిన్నకాక మొన్నే బెంగాల్‌కు చెందిన వలస కార్మికుడిని రాజస్థాన్‌లో దారుణంగా చంపారని, వలస కార్మికులను వెనక్కి వచ్చి ఓటు వేయకుండా అడ్డుకుంటున్నారని, వారికి రైలు టిక్కెట్లు అమ్మడం లేదని, వారి బస్సులను యూపీలో ఆపేస్తున్నారని ఆరోపించారు. వలస కార్మికులంతా తిరిగి వచ్చి వారి హక్కులను ఎవరూ ఊడలాక్కోకుండా చూసుకోవాలని అన్నారు. 'టీఎంసీ అభ్యర్థులను ఈడీ పిలిపించి బీజేపీకి తగినంత సీట్లు రాకపోతే, గెలిచిన ఎమ్మెల్యేలు బీజేపీకి మద్దతివ్వాలని చెబుతోంది. అయితే ఈ పాచిక ఎప్పటికీ పారదు' అని మమత స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతల్లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## ఇబ్రహీంపట్నం, క్యాతన్‌పల్లి మున్సిపల్ పీఠాలు బీఆర్ఎస్ సొంతం

**ఖానాపూర్ ఎన్నిక నేటికి వాయిదా**

**మంచిర్యాల మీడియా టుడే**
ఇబ్రహీంపట్నం, మంచిర్యాల, ఖానాపూర్, హైదరాబాద్ ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): కోర్టు వివాదాలు, రాజకీయ పార్టీల నేతల మధ్య విభేదాలు తదితర కారణాల వల్ల వాయిదా పడి న పలు మున్సిపాలిటీల చైర్మన్ ఎన్నికలు 51 రోజుల తర్వాత శనివారం జరిగాయి. ఇందులో రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపట్నం, మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ చైర్మన్ పీఠాలు బీఆర్ఎస్ సొంతమయ్యాయి. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక మాత్రం ఆదివారానికి వాయిదా పడింది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ టేకు ల సుదర్శన్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మున్సిపాలిటీలోని 24 వార్డులకు గాను బీఆర్ఎస్ 13 వార్డుల్లో, కాంగ్రెస్ 8, బీజేపీ 2, ఓ వార్డులో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. చైర్మన్ ఎన్నికకు ముందే బీఆర్ఎస్ తిరుగుబాటు అభ్యర్థి ఆకుల యాదగిరి, కాం గ్రెస్ కౌన్సిలర్లు, ఓ బీజేపీ కౌన్సిలర్, ఎక్స్ అఫీషియో సభ్యుడు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమావేశం నుంచి వెళ్లిపోయారు. కానీ, 12 మంది బీఆర్ఎస్ సభ్యులు, ఓ బీజేపీ సభ్యుడు, స్వతంత్ర అభ్యర్థితో కలిసి 14 మందితో కోరం ఉండడంతో ఎన్నికల ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. అలాగే, క్యాతన్‌పల్లి



మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ కు చెందిన గొడిసెల సంధ్యారాణి, వైస్ చైర్‌పర్సన్‌గా సీపీఐకి చెందిన మిట్టపల్లి సరిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్సిపాలిటీలో 22 వార్డులుండగా.. బీఆర్ఎస్ కు 10సీట్లు, మిత్రపక్షమైన సీపీఐకి 4స్థానాలు దక్కా యి.

# భారీ ఉగ్రకుట్ర భగ్నం..

**నలుగురు ఉగ్రవాదుల అరెస్టు..**

**ఢిల్లీ: మీడియా టుడే** దేశంలో భారీ పేలుళ్ల ఉగ్రకుట్రను ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు భగ్నం చేశారు. పేలుళ్లకు ప్రణాళికలు రచించిన నలుగురిని ఉత్తర ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం(ఏటీఎస్) అరెస్టు చేసింది. నిందితులకు పాక్ ఉగ్ర సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు విచారణలో తేలింది. నలుగురు నిందితులను సాకిబ్ అలియాస్ డెవిల్, వికాస్ గెహ్లావత్ అలియాస్ రౌనక్, లోకేశ్ అలియాస్ పాప్లా పండిట్ అలియాస్ బాబు అలియాస్ సంజు, అర్బాబ్‌గా గుర్తించారు. పాకిస్థాన్ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు వీరంతా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరంతా దేశవ్యాప్తంగా పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నలుగురు నిందితులు టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా పాకిస్థాన్ తీవ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నట్లు విచారణలో ఏటీఎస్ పోలీసులు గుర్తించారు. ప్రధాన నిందితుడు మీరట్‌కు చెందిన సాకిబ్ అలియాస్ డెవిల్ అని తెలిపారు. మిగిలిన ముగ్గురితో కలిసి దేశంలో అతను పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు వెల్లడించారు. ఏప్రిల్ 2న లక్నో రైల్వేస్టేషన్ వద్ద పేలుడుకు కుట్ర పన్నుతుండగా పక్కా సమాచారంతో ఘటనా స్థలానికి వెళ్లి వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిపై బీఎన్ఎస్, ఉపా చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి పేలుడు పదార్థాలు, ఏడు స్మార్ట్ ఫోన్లు, 24 కరపత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ నిందితులు కొన్ని ప్రదేశాల్లో చిన్నపాటి పేలుళ్లకు పాల్పడ్డారని.. దాన్ని వీడియో తీసి ఉగ్రసంస్థలకు పంపారని పోలీసులు తెలిపారు. దాని ద్వారా ఉగ్రసంస్థల నుంచి నిధులు సేకరించారని పేర్కొన్నారు. వీరంతా సోషల్ మీడియాను ఉపయోగించి యువతను తీవ్రవాదం వైపు



ఆకర్షించే ప్రయత్నం చేశారన్నారు. రైల్వే సిగ్నల్స్, గ్యాస్ సిలిండర్ల ట్రక్కులు, ప్రభుత్వ కీలక ఆస్తులే లక్ష్యంగా దాడికి ప్లాన్ చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే వీరంతా రాజకీయ ప్రముఖుల ఇళ్లు, ప్రముఖ సంస్థల వద్ద రెక్కీ నిర్వహించారని.. ఆ సమాచారాన్ని పాకిస్థానీ హ్యాండ్లర్లకు పంపారని తెలిపారు. ఘజియాబాద్, అలీగఢ్, లక్నోతోపాటు ప్రముఖ ప్రదేశాల్లో వీరంతా సర్వే చేశారని పోలీసులు పేర్కొన్నారు.

# రోహిత్‌రెడ్డికి ముగిసిన కస్టడీ

**ముగ్గురినీ కోర్టులో హాజరుపరిచిన పోలీసులు**

**శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 4 మీడియా టుడే**
రాష్ట్రంలో సంచలనం రేపిన మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్, కాల్పుల కేసులో ప్రధాన నిందితులైన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి, రితీశ్‌రెడ్డి, నమిత్ శర్మ పోలీసు కస్టడీ శనివారంతో ముగిసింది. దీంతో పోలీసులు వారిని రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరిచారు. కాగా, నిందితుల నుంచి మరింత సమాచారం రాబట్టాల్సి ఉందని, మరో మూడు రోజులపాటు వారిని కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సిట్ అధికారులు శనివారం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే దీనిని రోహిత్‌రెడ్డి తరఫు న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పటికే విడతల వారీగా ఆరు రోజులపాటు విచారించిన సిట్.. ఇంకా విచారించడానికి ఏముందని కోర్టుకు విన్నవించారు. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం.. తీర్పును సోమవారానికి వాయిదా వేసింది. అనంతరం వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా.. మూడు రోజుల కస్టడీలో నిందితుల నుంచి సిట్ పలు కీలక విషయాలు రాబట్టింది. మార్చి 14న జరిగిన డ్రగ్స్ పార్టీలో రితీశ్‌రెడ్డి లైసెన్స్‌డ్ గన్‌ను నమిత్‌శర్మ ఎందుకు తీసుకున్నాడు? కాల్పులు ఎందుకు, ఎవరి ఆదేశాల మేరకు చేశాడు? అసలు నమిత్ శర్మ, రోహిత్‌రెడ్డికి మధ్య సంబంధమేంటి? వీరికి అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా సభ్యులతో సంబంధాలు ఉన్నాయా? మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆర్థిక లావాదేవీలు, విదేశాల్లో వ్యాపారాలు, గత ప్రభుత్వ హయాంలో డ్రగ్స్ పార్టీలు ఎక్కడ జరిగాయి? ఆ పార్టీల్లో ఎవరెవరు పాల్గొన్నారు? వంటి కీలక విషయాలను రాబట్టింది.

# బిఆర్ఎస్ మండల నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 4**

కాంగ్రెస్ వైఫల్యాలని ఎండ కడతారనే ఉద్దేశంతో బిఆర్ఎస్ నాయకులను అరెస్టులు! అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష (బిఆర్ఎస్) నాయకులను ముందస్తు అరెస్ట్! చిన్నంబావి మండల కేంద్రంలో ఉదయం పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కొమ్ముకాస్తూ ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు చేస్తూ కాంగ్రెస్ పాలన సాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారం ఏకపక్షంగా సాగిస్తున్నారు. ప్రభుత్వ హయాంలో ప్రభుత్వంపై వ్యతిరేకత చూపుతున్న ప్రతిపక్ష నాయకులను ఎక్కడికక్కడ అణిచివేత ధోరణితో రేవంత్ పాలన సాగిస్తున్నారు. ఇలాంటి అణచివేతకు భయపడే ప్రసక్తే లేదని బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ అని బిఆర్ఎస్ కార్యకర్తలు ఇలాంటి అరెస్ట్ లకు భయపడే ప్రసక్తే లేదని మండల నాయకులు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కెసిఆర్ పాలన హయాంలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా రూపుదిద్దుకున్నది. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనలో దేశంలో వెనుకబడిన రాష్ట్రాల జాబితాలో చేరుతుందని వాపోయారు. పాలన చేతకాక రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఉండి ప్రతిపక్ష నాయకులను నిర్బంధించడం సరికాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వడ్డే మాను రామకృష్ణ. ఆనంద్ యాదవ్ లను అరెస్టు చేయడం జరిగింది.

# రసాయన శాస్త్రంలో నాగులంచ భుజంగరావుకు పీహెచ్.డీ



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 4 :**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి భుజంగరావు నాగులంచ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'స్రా-న్యూజా, రాజ-మీా ఖఅస౹ఎఎ విధానాల ద్వారా ఔషధ మోతాదు రూపాలలో జన్య విష మలినాలు, ఐసోమర్లు, విఘటన ఉత్పత్తులను అంచనా వేయడానికి, స్థిరత్వాన్ని సూచించే పద్ధతుల అభివృద్ధి, ధ్రువీకరణ'పై ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.కోటేశ్వరరావు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఔషధాలలో ఉండే మలినాలను కచ్చితంగా విశ్లేషించడానికి, పటిష్టమైన, నియంత్రణ ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విశ్లేషణా పద్ధతులను అభివృద్ధి చేయడంపై ఈ అధ్యయనం దృష్టి సారించినట్టు తెలియజేశారు. కచ్చితత్వం, సున్నితత్వం, విశ్వసనీయతను నిర్ధారించడానికి- ఈ అధ్యయనంలో న్యూజా, రాజ-మీా, ఖఅస రాజ-మీా/మీా వంటి అధునాతన సాంకేతికతలతో పాటు విశ్లేషణాత్మక రూపకల్పన ద్వారా నాణ్యత (ఉూఎఎ), ప్రయోగాల రూపకల్పన (ఐశీఝ)లను కూడా ఉపయోగించినట్టు వివరించారు. ఈ పరిశోధన, బలోక్సావిర్ మార్బాక్సిల్, గ్లిపిజైడ్, క్లోర్ జోక్సాజోన్, అబ్రోసిటినిబ్, సెర్ట్రాలిన్ వంటి కీలక ఔషధాలలో మలినాల విశ్లేషణపై దృష్టి సారించిందని తెలిపారు. ఇది అతి తక్కువ స్థాయిలో ఉండే జన్య విషపూరిత మలినాలను, విచ్ఛిన్న ఉత్పత్తులను సమర్థవంతంగా గుర్తించడానికి వీలు కల్పించడం ద్వారా, ఔషధ నాణ్యత, భద్రతను మరింత పటిష్టం చేసిందన్నారు. డాక్టర్ భుజంగరావు సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 30 లక్షల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 4 :**
పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లకు సంబంధించిన 75 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన రూ.30 లక్షల 67 వేల చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, గడ్డపోతారం మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, పృథ్వీరాజ్, శంకర్ రెడ్డి, శివరాజ్, రాజు, శంకర్, ప్రమోద్ గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్తంగి డివిజన్ పరిధిలోని న్యూ టౌన్ డిఎన్ కాలనీలలో

# పర్యటించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 4 :**
ఇటీవల జిహెచ్ఎంసిలో విలీనమైన ముత్తంగి డివిజన్ పరిధిలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ముత్తంగి డివిజన్ పరిధిలోని డిఎన్ కాలనీ, న్యూటౌన్ కాలనీలలో ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో సమావేశమై, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రధానంగా కాలనీలు ఏర్పడినప్పుడు నిర్మించిన సిసి రోడ్లు, అంతర్గత మురికినీటి కాలువలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయని, వెంటనే వాటిని ఆధునికరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా సీసీ రోడ్లు, యుజిడిల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని.. వెంటనే నిధులు మంజూరు చేస్తామని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటీవల జిహెచ్ఎంసిలో విలీనమైన ముత్తంగి పరిధిలోని ప్రతి కాలనీలో నూతన



అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట పటాన్ చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఈఈ సురేష్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు సిల్వెరి శ్రీనివాస్, శ్రీనివాస్ గుప్తా, కుమార్ గౌడ్, మేరాజ్ ఖాన్, కిట్టు, సందీప్, రామకృష్ణ, అబేద్, యాదగిరి, బాబుల్ రెడ్డి, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమను పంచడమే యేసు తత్వం

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 04 :**
కరీంనగర్ పట్టణంలో "రన్ ఫర్ జీసస్ " లో ఎమ్మెల్యే కవ్వంపల్లి మానవాళికి ప్రేమ పంచడమే యేసుక్రీస్తు తత్వమని మానకొండూరు ఎమ్మెల్యే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం కరీంనగర్లో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సాటి మనిషికి సాయం చేయడం, పేదలను కనికరించడమే ఏసుక్రీస్తు తత్వమన్నారు. కరుణామయుడైన యేసు క్రీస్తు ప్రేమను ప్రపంచ మానవాళికి పంచాలన్నదే రన్ ఫర్ జీసస్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. క్రైస్తవ్యం మతం కాదని, అది ఒక సన్మార్గమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల



ప్రతినిధులు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.
ఎంపీడీవో కుమారుని పెళ్లి ఎమ్మెల్యే హాజరు తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) నాగపూర్ మల్హోత్రా - సుమలత దంపతుల పుత్రుడు ఆశిష్ మెమో వివాహానికి టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొం డూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. హైదరాబాద్ లోని నిమ్మల కన్వెన్షన్ లో శనివారం జరిగిన ఈ వివాహ వేడుకకు డాక్టర్ కవ్వంపల్లి హాజరై నూతన వధూవరులను ఆశీస్సులు అందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మధ్యాహ్న భోజనాన్ని అకస్మికంగా పరిశీలించిన ఎంపీడీవో ముత్యాలరావు




**అశ్వాపురం,ఏప్రిల్04(మీడియా టుడే):**
అశ్వాపురం మండలంలోని మారుమూల గిరిజన గ్రామం మనుబోతులపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో ముత్యాలరావు అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని, మెనూను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పకుండా పాటించాలని పాఠశాల హెడ్మాస్టర్కు సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. అనంతరం మనుబోతులపాడు గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. వర్కింగ్ మేట్ ఎంపికపై గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలతో చర్చించారు. పనులు పారదర్శకంగా,సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోడియం పవన్ కుమార్,ఉపాధి హామీ ఏపీఓ సీతారామయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్,నాగేశ్వరరావు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడిని

## దాడిని ఖండించిన మాజీ మంత్రి పువ్వాడ

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : దాడులతో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అపహాస్యం చేస్తోందన్న మాజీ మంత్రి పువ్వాడ గజ్వేల్ లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వంలోని పార్టీ నేతలు రాజకీయ స్వార్థప్రయోజనాల కోసం దాడులు చేయడం సరికాదన్నారు. ఈ తరహా దాడులు, విధ్వంసాలతో ప్రజలను ప్రతిపక్ష పార్టీలని భయభ్రాంతులకు గురిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. భయపెట్టి దాడులు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆరోపించారు.

# పార్టీ కార్యకర్త ఎవరిని మీరు ఊరిపొలిమేర దటనివ్వలేదు

**జగిత్యాల మీడియా టుడే-ఏప్రిల్ 4**




జిల్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పై మొదలు పెట్టిన విమర్శల బాణాలు .రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా అవ్వకముందు కాంగ్రెస్ పార్టీ వెంటిలేటర్ పై ఉంది.. దాన్ని రేవంత్ రెడ్డి బ్రతికించాడు..నాలుగు దశాబ్దాలుగా నేను మీ వెంటే ఉన్నా. పార్టీ ఎన్నడు మిమ్మల్ని ఇబ్బంది పెట్టలేదు..గౌరవంగానే చూసింది..మీరు ఏ కార్యకర్తను కూడా ధరూరు దాటినివ్వలేదు.. గత 20 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీని విమర్శించిన మీరు ఈరోజు కాలేశ్వరం లేకపోతే తెలంగాణ నే లేదు అనే విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం..నెల రోజులలోనే బి ఆర్ ఎస్ పై మీకెందుకు ఇంత ప్రేమ వచ్చింది..!రేవంత్ ప్రభుత్వం ఎందుకు దిగిపోవాలి.. సంక్షేమ పథకాలు అమలు చేసినందుకా..?మీకు మంత్రి పదవి ఇచ్చి ఉంటే మీరు పార్టీకి రాజీనామా చేసేవారు కాదు కదా..? మీరే ప్రశ్నించారు మంత్రి పదవి నాకు ఎందుకు ఇవ్వలేదు అని..?మీ అనుచరులు డిసిసి అధ్యక్షుడు 20 లక్షలకు కౌన్సిలర్ టికెట్ అమ్ముకున్నాడు అని విమర్శిస్తే మీరు ఎందుకు వారించలేదు..?నాలుగు దశాబ్దాలుగా నా నిబద్ధత మీకు తెలియదా..?
ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీతో మీరు కలిసి పని చేయాలని కోరుతున్నాం..

# తెలంగాణ టార్గెట్ బాల్ కోచ్ గాగుగులోతు నగేష్

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 4 )**



మండల పరిధిలోనిగార కుంట తండా కు చెందిన గుగులోతు నగేష్ తెలంగాణ టార్గెట్ బాల్ జట్టు కోచ్ ఎంపికయ్యారు. ఉత్తరకాండలో ఈనెల 4 నుంచి 7 వరకు జరిగే సీనియర్ నేషనల్ పోటీలో ప్రతినిత్యం వెన్నంటి ఉన్నారు. ఎం పి ఈ డి. మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ నాలుగు సంవత్సరాల క్రితం ప్రైవేట్ కాలేజీలో సీటు వచ్చింది ఫీజు కట్టలేని స్తోమత. బీద కుటుంబానికి చెందిన గిరిజన యువకుడు ఈ అవకాశం దక్కటం పై హర్షం వ్యక్తం చేశారు. హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మరియు సింగిల్ ఏంటో మాజీ డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లా నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలోమాజీ నీటి సంఘం డైరెక్టర్ గుగులోతు వెంకట్రాం నాయక్. టిఆర్ఎస్ ఎస్టీ మండల అధ్యక్షులు సందీప్ నాయక్. నరేందర్ నాయక్, బాలు నాయక్, మాజీ వార్డ్ నెంబర్ శ్రీను నాయక్, విద్యా కమిటీ చైర్మన్ కోటయ్య, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ ఎంపీ నామ

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**




ఖమ్మం: గజ్వేల్‌లో ప్రధాన ప్రతిపక్ష నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల కార్యాలయాలపై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ విభేదాలు హింసకు దారి తీయకూడదని, ఇలాంటి ఘటనలు జరగడం సరైంది కాదని, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే, ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధుల కార్యాలయాల భద్రత బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తాయని, భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## రాష్ట్రస్థాయి జెన్కో పోటీల్లో బిటిపిఎస్ జట్టు ప్రతిభ

**- పలు విభాగాల్లో విజయం**

**- సాంస్కృతిక కార్యక్రమాల్లో మెరుగైన ప్రదర్శన**



**మణుగూరు ,ఏప్రిల్04(మీడియా టుడే):**
టిజిజెన్కో పరిధి పాల్వంచలోని కేటీపీఎస్ ఎ౦ఎ× స్టేజ్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహించిన రాష్ట్రస్థాయి జెన్కో షటిల్ బ్యాడ్మింటన్ ,సాంస్కృతిక టోర్నమెంట్‌లో బిటిపిఎస్ క్రీడా,సాంస్కృతిక బృందాలు అద్భుత ప్రతిభ కనబరిచాయి. షటిల్ బ్యాడ్మింటన్‌లో టీం ఈవెంట్ ,ఓపెన్ డబుల్స్ విభాగాల్లో ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి.సాంస్కృతిక కార్యక్రమాల్లో బెస్ట్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ అవార్డు సాధించగా, పాటల పోటీలలో ప్రథమ,తృతీయ స్థానాలు, డ్రామా విభాగంలో ద్వితీయ స్థానం దక్కించుకున్నారు.ఈ సందర్భంగా జట్టు సభ్యులు బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న ను మర్యాదపూర్వకంగా కలిసి ట్రోఫీలను అందజేశారు.ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ, టిజిజెన్కోలో క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలను ప్రతి సంవత్సరం కార్మికుల మానసిక ఉల్లాసం, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్నామని తెలిపారు.సంస్థలో ప్రతిభావంతులైన క్రీడాకారులు, కళాకారులు ఉన్నారని, వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలు సాధించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ఉద్యోగ బాధ్యతలను అంకిత భావంతో, భద్రతా జాగ్రత్తలతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్లు రమేష్ బాబు, శ్రీనివాసరావు, క్రీడా కార్యదర్శి కల్తీ నరసింహారావు,ఏడీఈ/టెక్ సత్యనారాయణమూర్తి, జట్ల కెప్టెన్లు బి. సత్యనారాయణ, సిద్ధల ఉసేన్, సభ్యులు సతీష్ రెడ్డి, సురేష్, శ్రీకాంత్, వీరమణి, రమాదేవి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పార్క్ సమస్య రీల్స్ చేసే వరకు తెస్తారా అంటూ అధికారులపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం

**కోదాడ అర్బన్ పార్క్ కు యుద్ధ పదికన అభివృద్ధి చర్యలు**

**అర్బన్ పార్క్ ను పరిశీలించి పనులు ప్రారంభించిన**

**మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు...**

**పార్క్ నిర్వహణ కు ఇద్దరు కామాటిలు కేటాయించాలని అధికారులకు ఆదేశం**

**స్థానికులకు పార్క్ సదుపాయాలు అందుబాటు లోకి తెస్తాం.**

**చైర్మన్ కుసుమ వెంకట్ రత్నం బాబు**



**కోదాడ, ఏప్రిల్ 04 (మీడియా టుడే)–:**
పార్క్ సమస్య రీల్స్ చేసే వరకు తెస్తారా అంటూ అధికారులపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. శనివారం కోదాడ మున్సిపల్ పరిధిలోని ఉత్తమ్ పద్మావతి నగర్ లో గల అర్బన్ పార్కు ను ఆమె పరిశీలించారు. పార్కులో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులకు ఆదేశించి పనులు పర్యవేక్షించి మాట్లాడారు.పార్క్ నిర్వహణ కు ఇద్దరు కామాటిలు కేటాయించాలని అధికారులకు ఆదేశించారు. గతం లో లక్షల రూపాయలు వ్యయం చేసి ఏర్పాటు చేసిన పార్క్ ఈ దుస్థితి కి చేరడం పై స్థానికులు ఆవేదన వ్యక్తం చేసారు. కాగా స్పందించిన చైర్మన్ పార్క్ లో అన్ని సదుపాయాలు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామనీ ఆదేశించారు. స్థానిక వార్డు ఆఫీసర్ వార్డు పార్క్ పర్య వేక్షణ చేయాలన్నారు. మునిసిపల్ బడ్జెట్ కేటాయించి పిల్లలు ఆటలు ఆడే పరి కరాలు, ఆహ్లాద కర వాతావరణం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ రామినేని ఉదయశ్రీ ప్రసాద్,మున్సిపల్ డిఈ సాయి లక్ష్మి , నాయకులు ఖాజా ఉన్నారు.

# ప్రేమ సేవ పరమార్ధమే సత్య సాయి మార్గం



**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 4 )**
సత్య సాయిబాబా బోధించిన బోధనలను అనుసరించి, ప్రతి వ్యక్తి మోక్షాన్ని సాధించవచ్చునని సత్య సాయిబాబా మిర్యాలగూడ సాయి సేవా సమితి కన్వీనర్ సిహెచ్. ఆదినారాయణ అన్నారు. సాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా నూరు గ్రామాలలో నూరు భజనలు చేయాలని సంకల్పించుకున్నామని అందులో భాగంగా ఈ రోజు గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామం లోని రామాలయం వద్ద 45 వ భజన కార్యక్రమం చేయటం జరిగిందని అన్నారు . ఈ భజన కార్యక్రమం లో మిర్యాలగూడ సత్య సాయిబాబా భజన బృందం తో పాటు గానుగబండ గ్రామ సత్యసాయి భక్తులు, సత్యసాయి కీర్తనలు ఆలాపన చేశారు. ఈ సందర్భంగా వారు,హాజరైన భక్తులు మాట్లాడుతూ సత్య సాయి బోధనలు అమోఘమైనవని,వారు ప్రజలందరూ ప్రేమతో ఉండాలని సేవా గుణం కలిగి ఉండాలని,ఆ మార్గం ద్వారానే మోక్ష ప్రాప్తిని పొందాలని వారు భక్తులకు ఉపదేశించినారని,వారి మార్గాన్ని అనుసరించడం ద్వారా,బాబా గారు ఇచ్చిన ఉపదేశాలను పాటించి సత్యమార్గం ద్వారా పయనించాలని వారు కోరారు. సత్యసాయి బోధనలు ఆచరణీయమైనవి కావుననే ఈరోజున కూడా వారు భౌతికంగా మన మధ్య లేకున్నా ప్రపంచ వ్యాప్తంగా వారి బోధనలు ప్రజల అనుసరిస్తున్నారని వారు అన్నారు.అనంతరం పంగ శ్రావణి ఆధ్వర్యంలో చెక్క భజన వేసినారు.ఈ భజన కార్యక్రమం లో మిర్యాలగూడ సాయి భక్తులు రఘు ,రేవతి , వేణు బాబు మరియు గానుగబండ గ్రామ సాయి భక్తులు మాజీ ఎంపిటిసి పోకల వెంకమ్మ,గుర్రం జయమ్మ,గోధుమల ఈశ్వరమ్మ, కట్ట ఝాన్సీ,షేక్ హిమాంబి,పంగా శ్రావణి,సత్వవతి, అనిత,జానపాటి సైదులు, , జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో నూతన కళావేదిక ఏర్పాటు

**నూతన కళావేదికను ప్రారంభించిన కమర్తపు మురళి**

**ఖమ్మం ఏప్రిల్ 4(మీడియా టుడే)**
ఖమ్మం నగరం: ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శాంతినగర్‌లో నూతనంగా నిర్మించిన కళావేదిక ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. ఈ కళావేదికను తన సోదరుడు టి. సురేష్ జ్ఞాపకార్థంగా వారి సోదరి టి. సూర్యకుమారి, రాంబాబు వారి తల్లిదండ్రుల సహకారంతో నిర్మించి పాఠశాలకు అందజేయడం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 24వ డివిజన్ కార్పోరేటర్ కమర్తపు మురళీ హాజరై విద్యార్థుల కరతాళధ్వనుల మధ్య కళావేదికను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకుని వేడుకకు మరింత శోభను చేకూర్చాయి. ప్రారంభోత్సవ అనంతరం దాత టి. సూర్యకుమారి ని అదే విధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారి తల్లిదండ్రులు మోతీలాల్, శివపార్వతిని పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం శాలువా పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి వారి కుటుంబం చూపిన సేవాభావాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కమర్తపు మురళీ మాట్లాడుతూ. “ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరం. సూర్యకుమారి, వారి తల్లిదండ్రుల సేవ ఆదర్శప్రాయమైనది. ఈ కళావేదిక విద్యార్థుల ప్రతిభను వెలికితీసే కేంద్రంగా నిలవాలని ఆశిస్తున్నాను” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు కృపా బాలానందం మాట్లాడుతూ “ఈ కళావేదిక నిర్మాణం పాఠశాల అభివృద్ధిలో ఒక ముఖ్యమైన



ఘట్టం. దాత కుటుంబం చూపిన సేవాస్ఫూర్తి ఇతరులకు కూడా ప్రేరణగా నిలుస్తుంది” అని పేర్కొన్నారు. దాత: టి. సూర్యకుమారి మాట్లాడుతూ “నా సోదరుడి జ్ఞాపకార్థంగా ఈ సేవ చేయడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. మా తల్లిదండ్రుల ఆశీస్సులు ప్రోత్సాహమే నాకు బలం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చల్లగాని కృపాబాలానందం ఎఫ్ఎసి, ఉపాధ్యాయులు టి.జీవన్, గౌరి, డాన్ బాస్కో, రవికుమార్, ఆదినారాయణ, ఆశాకుమారి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల తరపున దాత కుటుంబానికి ప్రధానోపాధ్యాయులు చల్లగాని కృపాబాలానందం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు

**విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసిన బాధితురాలు పద్మ**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**




ఖమ్మం : గత సంవత్సర కాలంగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన అమ్మడి పూడి పద్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమ్మడి పూడి పద్మ మాట్లాడుతూ... తన తండ్రి అమ్మడి పూడి సత్యం కు మొదటి భార్య మంగమ్మకు ఐదుగురు సంతానమని , రెండో భార్య భాగ్యమ్మకు ఒక కుమారుడు జన్మించాడని, తన తండ్రి తో పాటు ఇద్దరు భార్యలు కూడా మృతి చెంది చాలా కాలం అవుతుందని తెలిపారు. ఇద్దరు భార్యలకు కలిగిన సంతానానికి ఉమ్మడిగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ కోసం కామేపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయంలో గత సంవత్సరం క్రితం ఫ్యామిలీ నెంబర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేయడం జరిగిందని తెలిపారు. సర్టిఫికెట్ కోసం తహసిల్దార్ ను కలిస్తే ఆర్ ఐ ని కలవమని, ఆర్ ఐ ని కలిస్తే వీఆర్వో ను కలవమని ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు కుటుంబ సభ్యులు కలిసి సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసిన సకాలంలో సర్టిఫికెట్ ఇవ్వకుండా చెప్పులు అరిగేలా తిరిగిన సర్టిఫికెట్ ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తీసుకొనే హక్కు తమకు ఉందని, కానీ కామేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో అధికారుల తీరు అభ్యంతరకరంగా, అనాలోచిత చర్యగా ఉందని, జిల్లాలో బహుశా రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా కేవలం కామేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలోనే ఇటువంటి వింత ప్రవర్తన కలిగి ఉండటం విచారకరమని మండిపడ్డారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని తక్షణమే తమకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఘటన మరెవరికి రాకూడదని వేడుకున్నారు. జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ ఇతర ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని తమకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు


# ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ




**కోదాడ,ఏప్రిల్ 04 (మీడియా టుడే)–:**
యేసు ప్రభువువారి ఈస్టర్ పండుగ సందర్భంగా కోదాడ పట్టణంలో నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య పాస్టర్ ఆర్గనైజేషన్ తో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరత్నం బాబు హాజరై జండా ఊపి రన్ ఫర్ జీసస్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యేసుక్రీస్తు పండుగలు పట్టణంలో ఎంతో శాంతియుతంగా క్రైస్తవులు జరుపుకుంటారని ఈ ర్యాలీ ఏసుప్రభు వారు మరణించి తిరిగి లేచిన సందర్భంగా క్రైస్తవులు ఎంతో భక్తిశ్రద్ధలతో వీధుల్లో పరిగెడుతూ నినాదాలతో దేవుని స్తుతిస్తారని కొనియాడారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ ప్రపంచవంతటా క్రైస్తవులు జరుపుకునే అతిపెద్ద పండుగ గుడ్ ఫ్రైడే ఈస్టర్ పండుగలు అని ఇవి ఎంతో శాంతియుతంగా క్రైస్తవులు జరుపుకుంటారని సర్వమానవారికి ఏసుప్రభు రక్షకుడిగా మానవాళి పాపం కొరకు చనిపోయి తిరిగి లేచాడని కొనియాడారు.ఆరు మండలాల నుంచి ప్రజలు తండోపతండాలుగా పాల్గొని ఏసుప్రభు కొరకు పరుగు అని నినాదం చేస్తూ ఎంతో ఉత్సాహంగా పరుగులు తీశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ ఫెలోషిప్ కోర్ కమిటీ చైర్మన్ రెవరెండ్ డాక్టర్ శ్రావణ్ కుమార్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ రెవ డాక్టర్ యేసయ్య, కోర్ కమిటీ వర్కింగ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, గుడిబండ ఏసయ్య, నియోజకవర్గ ప్రెసిడెంట్ బ్రదర్ రామారావు, టౌన్ ప్రెసిడెంట్ సైమన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాస్, నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, సెక్రెటరీ కొర్నేలీ, యూత్ ప్రెసిడెంట్ సురేష్, పంది తిరపతయ్య, రాంబాబు, పౌలు చారి, అనంతగిరి ప్రెసిడెంట్ రాజేష్, మోతే ప్రెసిడెంట్ లాజర్, నల్గొండ ప్రెసిడెంట్ గాబ్రియల్, ఇంకా స్త్రీలు పురుషులు యవనస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బీఆర్ఎస్‌ను వీడిన బోటిమీదిపల్లె సర్పంచ్

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సర్పంచ్ గౌరవేణి శివాని - కండువా కప్పిన కవ్వంపల్లి



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ . మీడియా టుడే , ఏప్రిల్ 04**

మానకొండూర్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్‌లో చేరికల పర్వం కొనసాగు తున్నది. ఇప్పటికే పలు మండలాల్లో బీఆర్ఎస్ కు చెందిన సర్పంచులు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. తాజాగా శనివారం ఇల్లంతకుంట మండలం బోటిమీదిపల్లి గ్రామ సర్పంచ్ గౌరవేణి శివాని తన భర్త సుమన్ తో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ కండువాలు కప్పారు.వారితోపాటు ఉప సర్పంచ్ లతిక కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు మరియు సిద్ధాంతాలకు ఆకర్షితులై గౌరవ మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డ టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన బోటిమీదిపల్లి గ్రామ సర్పంచ్ శివాని,ఆమె భర్త సుమన్, ఉప సర్పంచ్ దంపతులు లతిక - నరేష్, వార్డు సభ్యులు గౌరవేని పర్సరాములు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దురుమట్ల రాములు, సభ్యులు గొడుగు నర్సింగం, దుర్గయ్య, రాజయ్య, దేవయ్య, లచ్చయ్య, లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పలు అభివృద్ధి పనులు చూసి బీఆర్ఎస్ నుంచి చాలా మంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ఎంతో ఆశతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సర్పంచులకు సముచిత స్థానం ఇవ్వడమే కాకుండా వారి గ్రామాల అభివృద్ధికి తప్పకుండా పాటుపడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో చేరిన వారందరినీ ఆయన అభినందిస్తూ కాంగ్రెస్ విధానాలకు అనుగుణంగా నడుచుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య,ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు, తిప్పాపూర్ సర్పంచ్ మంజుల రమేష్, రేపాక సర్పంచ్ కాత మల్లేశం, అంతగిరి సర్పంచ్ అరుకాల నవీన్,వల్లంపట్ల సర్పంచ్ నేరెళ్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### మూగజీవాల సేవలోనే కాదు దానగుణంలోనూ తాము సైతం అంటూ

# పశు ఔషధ బ్యాంక్‌నకు పది వేల విరాళం అందించిన పశువైద్యులు

**- అభినందించిన డా.డి. శ్రీనివాసరావు, రంగారెడ్డి జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ , జాయింట్ డైరెక్టర్**

**కోదాడ, ఏప్రిల్ 04 (మీడియా టుడే)-:**

కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో డా మాడుపల్లి రవికుమార్, డా .అఖిల దంపతులు , పశువైద్యంలో పశు పోషకులకు చేయూతనిస్తున్న పశు ఔషధ బ్యాంక్ కోసం పదివేల రూపాయల విరాళాన్ని, రంగారెడ్డి జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ , జాయింట్ డైరెక్టర్ డా.డి. శ్రీనివాసరావు చేతుల మీదుగా అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్యకి అందించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ , నడిగూడెం మండలంలో పశు వైద్యులుగా మూగజీవాలకు సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందిన పశు వైద్యాధికారులు డా .యం రవికుమార్, డా. అఖిల దంపతులు అన్నారు. ప్రాణం విలువ తెలిసిన వారు, అందులోనూ, నోరులేని జంతువుల పట్ల అమితమైన ప్రేమాభిమానాలు కలిగిన వీరు పశువైద్యంలోనే కాదు పశుప్రాణ రక్షణకు అవసరమైన పశు ఔషధాల విరాళం లోనూ ముందుండే సంకల్పం వారి స్వంతం అన్నారు. తన తండ్రి కీ శే. మాడుపల్లి సూర్యప్రకాశ్ వర్ధంతి పురస్కరించుకొని వారిజ్ఞాపకార్థం పదివేల రూపాయలను కోదాడ పశు ఔషధ బ్యాంక్ నకు విరాళంగా అందించి జంతువుల పై ప్రేమ తమ తండ్రిపై గౌరవం చూపించడం అభినందనీయమని అన్నారు. పశు ఔషధ బ్యాంక్ సేవలను గతంలో దగ్గర ఉండి చూశానని, నిస్వార్థ సేవలతో నిర్వహిస్తున్న పశు ఔషధ బ్యాంక్ పశుపోషకులకు కోట్ల రూపాయల అదనపు సంపదను సృష్టిస్తున్న సేవలను జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర అధికారులు ప్రశంసిస్తున్నారని అన్నారు.కోదాడ పశు ఔషధ బ్యాంక్ స్ఫూర్తితో రంగారెడ్డి



జిల్లాలో సైతం పశుపోషకుల కోసం దాతల సహకారంతో పశు ఔషధ బ్యాంక్‌ల ఏర్పాటుకు కృషిచేస్తున్నామని తెలిపారు కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన వివిధ మండలాల పశువైద్యులు, డా వీరారెడ్డి, డా .శిరంశెట్టి కిరణకుమార్ డా జయసుధ, డా. శ్రీకాంత్, డా వెంకన్న డా మమత, డా శ్రావణి, డా రవికుమార్, డా శైలజ, సిబ్బంది సాయికృష్ణ, చిరంజీవి కర్ణ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# క్షేత్రస్థాయి పర్యటనలు పెంచి ప్రజా సమస్యలపై తక్షణం స్పందించాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్ -ఆళ్లపల్లిలో కలెక్టర్ విస్తృత పర్యటన - గృహాలు, పాఠశాలల పరిశీలన.**







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్04(మీడియా టుడే):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృత స్థాయి క్షేత్ర పర్యటన నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, విద్యాసంస్థలను పరిశీలించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతోగు గ్రామంలో మంజూరైన 19 ఇళ్లలో కేవలం 3 ఇళ్లు మాత్రమే రూఫ్ స్థాయికి చేరుకోవడంపై వివరాలు తెలుసుకుని, మిగిలిన ఇళ్లను గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆళ్లపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేక తరగతులను పరిశీలించి, విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని సూచించారు. మధ్యాహ్న భోజన నాణ్యతపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు.

**ఆరోగ్యం, వ్యవసాయం, త్రాగునీటి అంశాలపై దృష్టి..**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రైతు వెంకటేశ్వర్లు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను పరిశీలించి ఆధునిక సాగు పద్ధతులను ప్రోత్సహిం చారు. మండలంలో త్రాగునీటి సరఫరా, మిషన్ భగీరథ పరిస్థితిపై సమీక్షించి, ఎండాకాల సమస్యలకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించకపోతే వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**భూభారతి, విద్య, ఉపాధి పనులపై అధికారులకు హెచ్చరిక.**

తహసీల్దార్ కార్యాలయంలో సేవలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. విద్యాశాఖలో మధ్యాహ్న భోజన పథకంలో లోపాలు గుర్తించిన నేపథ్యంలో, నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓను హెచ్చరించారు. మహిళా సంఘాలను బలోపేతం చేయడం, ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా అమలు చేయడం పై దృష్టి సారించాలని సూచిం చారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ జగదీష్వర్ ప్రసాద్, ఎంపీడీఓ శ్రీను, మండల ప్రత్యేక అధికారి లాల్ చంద్, ప్రధానోపాధ్యాయురాలు సరోజినీ, హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో విధవరాలు స్థలం

**మేయర్ గణేష్‌ని ఆశ్రయించిన బాధితురాలు**

**తక్షణమే న్యాయం చేయాలని అధికారులకు ఆదేశం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్04(మీడియా టుడే):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్త గూడెం మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్లో 2006వ సంవత్సరంలో 100 గజాల స్థలం చింతల చెరువు రాణి పేరు మీద ఉండేది నేడు ఆ స్థలం నాది అంటూ విధవరాలైన రాణి మీద దౌర్జన్యాన్ని కి దిగుతూ స్థలం కబ్జా చేసిన వైనం పాత కొత్తగూడెం రామచంద్ర స్కూల్ ఎదురుగా చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకెళ్తే 2006వ సంవత్సరంలో 1-2-236/2 ఏ/2× గల ఇంటి నెంబర్ లో చింతల చెరువు రాణి భర్త పేరు వెంకట్ (లేట్) కులము మాదిగ నివాసం ఉండేవారు. కొన్ని సంవత్సరాల అనంతరం భర్త అనారోగ్యంతో చనిపోవడంతో దిక్కులేని రాణి బంధువుల వద్ద పాల్వంచలో ఉండేది. ఆ క్రమంలో గత మూడు సంవత్సరాల నుండి ఈ స్థలం నాది అంటూ మహిళా ఓర్సు కృష్ణ వేణి కులం వడ్డెర వారు వచ్చి బాధితురాలు రాణిని దుర్భాషలాడుతూ నీ దిక్కున కాడ చెప్పుకో అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. దిక్కులేని బాధితురాలు కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ ని ఆశ్రయించి వినతి పత్రం అందజేసిన రాణి .ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేదల పక్షపాతి అని కొత్తగూడెం శాసనసభ్యులు కూణంనేని సాంబశివరావు నేతృత్వంలో కొత్తగూడెం అభివృద్ధి చెందుతుందని పేదల కష్టాలు తీర్చడమే సిపిఐ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకువెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని వారు విధవరాలు అయిన రాణి కి హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం బాధితురాలు రాణి మాట్లాడుతూ, దిక్కులేని వారికి దేవుడే దిక్కు అని భావించి మేయర్ కు వినతి పత్రం అందజేశానని వారు దయా హృదయంతో వెంటనే స్పందించి అధికారులను అప్రమత్తం చేసి కబ్జా గురైన ల్యాండ్ వివరాలు వెంటనే సేకరించాలని తక్షణమే బాధితురాలికి న్యాయం జరగాలని వారు ఆదేశించడం చాలా సంతోషంగా ఉందని పేదలమైన మా అవసరాలను తీరుస్తానడము పేదల పార్టీ సిపిఐ వెంటే మేము ఉంటామని వారు ఆనందాన్ని వ్యక్తపరిచినారు.

# అంగన్వాడి కేంద్రం 5వ సెంటర్లో ఆరోగ్య పోషణ దినోత్సవం



**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 4 )**

ఈరోజు గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో అంగన్వాడి 5వ సెంటర్ లో సర్పంచ్ కటకం వేణు ఆధ్వర్యంలో గ్రామ ఆరోగ్య పోషణ దినోత్సవం జరుపుకున్నారు. అలాగే ఈ సమావేశంలో ఏడు నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులకు టెక్రోమేషన్ అందించినారు( బాలామృతం ప్యాకెట్) అదే విధంగా పిల్లలను ప్రతిరోజు తప్పకుండా అంగన్వాడి సెంటర్కు పంపించాలని కోరినారు ఈ సమావేశంలో పిల్లలు గర్భిణీ బాలింతలు తల్లులు అంగన్వాడీ టీచర్ కటకం ఉమా హెల్పర్ భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మీడియా టుడే ఏప్రిల్04:**

కొడకండ్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్న శ్రీలత విష్ణు ప్రథమ పుత్రుడు చి,,శ్రీను - రజిని కొడకండ్ల మార్కండేయ ఫంక్షన్ హాల్ లో వివాహ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు ఉన్నారు.

# కార్మికుల కుటుంబాలను రోడ్డుపాలు చేస్తామంటే సహించేది లేదు

## సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్



**మందమర్రి / మీడియా టుడే ఏప్రిల్ 4 2026:**
టెండర్ పేరుతో కార్మికుల కుటుంబాలను రోడ్డుపాలు చేస్తామంటే సహించేది లేదనీ కొత్త టెండర్ పిలిచి, కార్మికులకు డ్యూటీలను కల్పించాలని ఆందోళన పోరాటాలకు పిలుపునిస్తున్నామనీ శనివారం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఎస్ అండ్ పిసి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు సంబంధించిన టెండర్ గడువు ముగిసి నెల రోజులు గడిచిపోతున్న,నేటికీ కొత్త టెండర్ పిలవకపోవడంతో దాని పైనే ఆధారపడిన దాదాపు 220 కుటుంబాలు ఒక్కసారిగా రోడ్డున పడ్డాయి అన్నారు. దీనిపై అధికారులను పలుమార్లు కలిసిన రేపు,మాపు అంటూ కాలయాపన చేస్తూ కార్మికులను ఆశ పెట్టడమే తప్ప,కార్మికులకు న్యాయం చేసే పద్ధతిలో అధికారులు వ్యవహరించడం లేదని తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో ఉపాధి పొందే కార్మికుల విషయంలో నిర్లక్ష్యమే ప్రధాన కారణమా? లేకుంటే వారిని తొలగించేందుకే ఈ జాప్యం చేస్తున్నారా అనేది కార్మికుల్లో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయనారు.గత నెల రోజులుగా ఉపాధి లేక కార్మికులు ఆర్థికంగా,మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఏరియా జిఎందీనిపై స్పందించి, కొత్త టెండర్ పిలిచి, కార్మికులందరినీ వెంటనే వీధిలోకి తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా కోరుకుంటున్నాం పేర్కొన్నారు.కొత్త టెండర్ పిలిచి, కార్మికులందరిని వీధిలోకి తీసుకోవాలని ఆరవ తేదీ సోమవారం నుండి నిరసన, ఆందోళనలకు సైతం పిలుపునివ్వడం జరిగిందన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలి

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 4, 2026:**
గోదావరి పుష్కరాల నిర్వహణకు పూర్తి కార్యచరణ సిద్ధం చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శనివారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని గోదావరి నది తీరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, చెన్నూర్ తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, దేవాదాయ, విద్యుత్, రహదారులు భవనాల శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో పుష్కర ఘాట్ ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు దక్షిణాది కుంభమేళా తరహాలో ఉంటాయని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదావరి నది పరివాహకంలో అనువైన ప్రాంతాలలో పుష్కరాల ఏర్పాట్ల కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, ప్రజా రవాణా వ్యవస్థ, పుష్కర ఘాట్ ప్రాంతాలలో లైటింగ్, త్రాగునీటి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ ఏర్పాట్లలో భాగంగా చెన్నూర్ పట్టణంలోని మహంకాళి కాలనీ నుండి పుష్కర ఘాట్ వరకు నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పుష్కరాలలో భక్తుల సంఖ్య అంచనా ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, వెలుతురు, పారిశుద్ధ్యం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భక్తుల సంరక్షణ దిశగా పుష్కర స్నానాల ప్రాంతాలలో ముందస్తు అప్రమత్తత చర్యలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గోదావరి నది తీర ప్రాంతాలలో పుష్కరాల కొరకు ప్రభుత్వం 500 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని, క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి పుష్కరాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో స్మశాన వాటిక ఏర్పాటు కొరకు 1 కోటి రూపాయలు కేటాయించి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ గోదావరి తీరంలో పుష్కర స్నానాలకు రోజుకు 2 లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం



ఉందని, పార్కింగ్, వాహనాల నియంత్రణ కొరకు అంతర్గత రహదారుల విస్తరణ, మున్సిపల్ పరిధిలోని రహదారుల విస్తరణ, మూత్రశాలలు, దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదుల ఏర్పాటు శాశ్వత ప్రాతిపదికన చేసే విధంగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. పుష్కర ఏర్పాట్లలో భాగంగా ఫిబ్రవరి 2027 నాటికి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అనంతరం చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో ఆర్.టి.సి. బస్ డిపో ఏర్పాటులో భాగంగా కొనసాగుతున్న పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అందరి ఆరోగ్యం కోసం "ప్రపంచ పర్యావరణ సంస్థ" కృషి అభినందనీయం

## సేవకు శ్రీ సార్వి సంస్థ నిర్వాహకురాలు స్రవంతి సహకారం మరువలేనిది

**- భద్రాచలం ఎంఈఓ రమ**

**భద్రాచలం,ఏప్రిల్04(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం,పాల్వంచ, అన్నపురెడ్డిపల్లిప్రాంతాల్లో ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో, శ్రీ సార్వి సంస్థ సహకారంతో బాలికల ఆరోగ్యంపై విస్తృత స్థాయి అవగాహన సదస్సులు నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాలల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థినుల నుండి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎంఈఓ టి. రమ మాట్లాడుతూ, ఆడబిడ్డల నెలసరి ఆరోగ్యంపై సరైన అవగాహన లేకపోవడం వల్ల శారీరక, మానసిక సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు సూచనల ప్రకారం ప్రతి విద్యాసంస్థలో ఉచిత శానిటరీ ప్యాడ్స్ అందించాల్సిన అవసరం ఉన్నప్పటికీ అమలు లోపిస్తున్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.సభాధ్యక్షుడు సిహెచ్ కళాసాగర్ మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణ సంస్థ గత 14 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణతో పాటు మహిళల ఆరోగ్యం, విద్యపై సేవలు అందిస్తున్నదని తెలిపారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అవగాహన కొరత కారణంగా బాలికలు ఎన్నో ఇబ్బందులు




ఎదుర్కొంటున్నారని అన్నారు.శ్రీ సార్వి సంస్థ నిర్వాహకురాలు స్రవంతి మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యం, గౌరవం కోసం బయోడీగ్రేడబుల్ శానిటరీ నాప్కిన్స్ పంపిణీ కార్యక్రమాన్ని విస్తృతంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంట్లో ఆడబిడ్డలు ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు తమ వంతు సేవలు అందిస్తామని చెప్పారు.సంస్థ ప్రతినిధులు మహిళల ఆరోగ్యంపై అవగాహన లేకపోవడం వల్ల క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులు పెరుగుతున్నాయని హెచ్చరించారు. పర్యావరణ కాలుష్యం కూడా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు.ఈ సందర్భంగా వేలాది మంది బాలికలకు ఉచిత శానిటేషన్ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది. భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని ప్రాంతాలకు ఈ సేవలను విస్తరించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాబు వైద్యానికి ఆర్థిక సహాయం చేయండి



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 4 :**
పటాన్ చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ చెందిన సాయి కిరణ్ చారి, సరస్వతి దంపతుల కుమారుడు మాన్విక్ చారి. రామచంద్రపురం లోని విద్యా భారతి హై స్కూల్ లో మాన్విక్ చారి ఎల్ కే జీ చదువుతున్నాడు. బాబు అస్వస్థత గురవడంతో బాలుడిని తల్లిదండ్రులు ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు బాబుకు క్యాన్సర్ మొదటి దశలో ఉందని తల్లిదండ్రులకు చెప్పారు. వైద్య ఖర్చులు సుమారు రూ 3 లక్షలకు పైగా ఖర్చవుతుందని వారు ఆవేదన చేశారు. లక్ష నలభై వేలు వరకు బాబు వైద్యానికి ఖర్చు చేసినట్లు తల్లిదండ్రులు తెలిపారు. మిగతా రూ 1,70,000 వరకు బాబు వైద్యానికి ఖర్చవుతుందన్నారు. తమ వద్ద ఆ డబ్బు లేదని, దాతలు ముందుకు వచ్చి సహాయం చేసి, మా బాబును బతికించాలని తల్లిదండ్రులు ఆవుసుల సాయికిరణ్ చారి, సరస్వతిలు వేడుకుంటున్నారు. సెల్ నంబర్ 91544 79864 లో సంప్రదించగలరు.

# ఉరి పెట్టుకొని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 4)**
గరిడేపల్లి ఎస్ఐ చలి కంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి గ్రామానికి చెందిన గల్లా దుర్గమ్మ కు ఇద్దరు కుమార్తెలు, చిన్న కుమార్తె వేదామృత (17) ఇంటర్ మొదటి సం.నేరేడుచర్ల పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో చదివి సెలవులు అయినందున ఇంటి వద్ద ఉంటున్నది.తేదీ 3.4.26 న సాయంత్రం 6 గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేనిది చూసి వ్యక్తిగత కారణాలతో ఫ్యాన్ కు ఉరి వేసుకుని చనిపోయిందని తల్లి దుర్గమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పరిశోధన ప్రారంభించనైనది.

# చెన్నూరులో హింసను ప్రోత్సహిస్తే ఊరుకునేది లేదు

## కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



**మందమర్రి / మీడియా టుడే ఏప్రిల్ 4, 2026:**
క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికపై కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఘాటుగా స్పందించారు."చెన్నూరులో హింసను ప్రోత్సహిస్తే ఊరుకునేది లేదు.ఖబడ్దార్ బాల్క సుమన్ చెన్నూరులో హింసను ప్రోత్సహిస్తే ఊరుకునేది లేదని,అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాం.సుమన్ వ్యవహారా శైలిలో ఎలాంటి మార్పు లేదు.అందుకే చెన్నూరు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు.పాత సుమన్ లా మళ్లీ అదే రీతిలో వ్యవహరిస్తే చెన్నూరు ప్రజలు ఊరుకోరు..మళ్ళీ తగిన గుణపాఠం చెప్తారు.గత ఎన్నికల్లో బట్టలిప్పి కొడతానని వ్యాఖ్యలు చేసినందుకే చెన్నూరు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు.ప్రజాసౌమ్య పద్ధతి లో ఎన్నికలకు కట్టుబడి ఉన్నామనేదానికి నిదర్శనం ఈ క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికలు. మొదటి నుంచి మేము ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాం,కానీ బాల్క సుమన్ బీఆర్ఎస్ లీడర్లు రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీని బదనం చేసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే మా కాన్వాయ్ పై దాడి చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో చెన్నూరు నియోజకవర్గం లో ఈసారి ఎన్నికలు జరిగాయి. కానీ టిఆర్ఎస్ హయాంలో బెదిరించి ఏకగ్రీవాలు చేసి ఎన్నికలు జరగకుండా అడ్డుకున్నా చరిత్ర బాల్క సుమన్ ది. బాల్క సుమన్ల బెదిరింపు, రౌడీ రాజకీయాలు మేము చేయలేదు చేయబోము. అలా చేస్తే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదు.క్యాతన పల్లి మున్సిపాలిటీని, చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా. ఎన్నికైన చైర్మన్,వైస్ చైర్మన్ కి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు"అని అన్నారు.

# ఏజెన్సీ గ్రామాల్లో గ్రూప్-1 డిప్యూటీ కలెక్టర్ల పర్యటన



**భద్రాచలం,ఏప్రిల్04(మీడియా టుడే):**
రెండు రోజుల పర్యటన నిమిత్తం ఏజెన్సీ ఏరియా పరిధిలోని గ్రామాలలో పర్యటించడానికి ఐటీడీఏ పీవో బి రాహుల్ సూచనల మేరకు లింగాపూర్ గ్రామానికి రావడం జరిగిందని శిక్షణ గ్రూప్ వన్ డిప్యూటీ కలెక్టర్ల బృందం సభ్యుడు రాజ్ కుమార్ అన్నారు. లింగాపూర్ జిపిఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మమేకమై, అనంతరం గ్రామస్తులతో సమావేశమై గ్రామంలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు.ముఖ్యంగా మంచినీటి సౌకర్యం, గిరిజనులకు వైద్య సేవలు, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, అంగనవాడి కేంద్రాల్లో పోషకాహారం, గర్భిణీలకు అందుతున్న సేవలు, భూ సమస్యలు, పిసా చట్టం అమలు, రహదారి సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్లు వంటి అంశాలపై వివరాలు సేకరించారు. ఈ సమస్యలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి నివేదించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని రాజ్‌కుమార్ హామీ ఇచ్చారు.అనంతరం రేకుపల్లి వన్ ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థినులతో కలిసి భోజనం చేసి, మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా అని పరిశీలించారు. విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకుని, పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై సూచనలు ఇచ్చారు. పరీక్షల అనంతరం సమయాన్ని వృథా చేయకుండా లక్ష్యంపై దృష్టి సారించి ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం గిరిజన విద్యకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ప్రతి తరగతిలో విద్యార్థినులను ఉపాధ్యాయులుగా నిలబెట్టి బోధనలో పాల్గొనిపించి, విద్యా నైపుణ్యాలపై మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ కుమార్, ఏవో సున్నం రాంబాబు, తాసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో వివేక్ రామ్, సెక్రెటరీ స్రవంతి, జిపిఓ వెంకన్న, సర్పంచ్ శ్యామల రవి వర్మ, ఆర్ ఐ వెంకటేశ్వర్లు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పచ్చని హరిత వనాన్ని నాశనం చేస్తున్న గ్రామ ఉపాధ్యాయుడు

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : రూరల్ మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల పోలిశెట్టి గూడెం నందు గతంలో పనిచేసిన ప్రధానో పాధ్యాయుడు నాగటి ప్రసాద రావు ఎంతో కష్టపడి 2013లోనే ప్రభుత్వము కంటే ముందు హరితా హారాన్ని ప్రవేశపెట్టి పాఠశాలను పచ్చని మొక్కలతో నింపి ఆహ్లాద కరమైన వాతావరణంలో కలిగించిన ఘనత ఆయనకి దక్కింది. గ్రామ ములో ప్రతి ఒక్కరూ పాఠశాలను చూసి ఎంతో సంతోషపడేవారు. బదిలీపై మరో పాఠశాలకు వెళ్లారు.అప్పటినుండి ఈ మొక్కల పోషణ పై అసమర్థం గా నిర్లక్ష్యంగా హరిత వనాన్ని సర్వనాశనం చేస్తున్నారు. ఇటీవల పాఠశాలను పరిశుభ్రం చేయవలసిందిగా గ్రామ సెక్రెటరీ పనివాళ్లను పాఠశాలకు పంపించ గా వారు పాఠశాలలో ఉన్న చెత్తను ఆ పచ్చని చెట్ల మధ్య గుట్టగా పోసి తగులు పెట్టగా అనేకమైన చెట్లు పచ్చదనంతో ఉన్న మొక్కలు కాలిపోతుండ గా పాఠశాల ఉపాధ్యాయుడు చోద్యం చూస్తున్నట్లుగా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించిన తీరు గ్రామస్తులను ఆశ్చర్యపరిచింది.ఈ విషయాన్ని అధికారులకు తెలియజేయవలసిందిగా గ్రామస్తులు విన్నపాలు తెలియజేస్తున్నారు.నిర్లక్ష్య వైఖరితో సెక్రెటరీ చేసిన ఈ దారుణానికి సహకరించిన ఉపాధ్యాయుడు కలిసి పాఠశాల హరిత వనాన్ని నాశనం చేశారు. ఈ విషయమై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు



# ఫీజు రీయింబర్స్మెంట్‌పై హై కోర్టు వ్యాఖ్యలు బాధాకరం

**విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు**

**ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి**

**విలేకర్ల సమావేశంలో జార్జి రెడ్డి పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్ నాగేశ్వర రావు**




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : ఫీజు రీయింబర్స్మెంట్ పై హై కోర్టు వ్యాఖ్యలు బాధాకరమని, తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో విడుదల చేయడంలో ప్రభుత్వాలు తీవ్ర జాప్యం చేస్తున్నాయని జార్జి రెడ్డి పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్ నాగేశ్వర రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జార్జి రెడ్డి పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్ నాగేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థుల విద్యా భవిష్యత్ పై నీలి నీడలు కమ్ముకున్నాయని ,విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని, ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల్లో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు అనేక రోజులుగా ఉద్యమాలు నిర్వహిస్తు న్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఫీజు బకాయిలు విడుదల చేస్తామని గడువులు పెడుతూ కాలం గడుపుతున్నాయి, కానీ నిధులు మాత్రం రిలీజ్ చేయడం లేదని ఆవేదన వెల్లబుచ్చారు.సహజంగాప్రభుత్వాలు తమ బాధ్యత విస్మరించిన సందర్భంలో కోర్టులు ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యహరించేలాగా ఆదేశాలు ఇస్తుంటాయని కానీ ఇక్కడ మాత్రం విద్యార్థులపై భారం కలిగించేలా తాజా ఆదేశాలు ఉన్నాయని,తెలంగాణ ఉన్నత న్యాయ స్థానం ఇటీవల ఇచ్చిన (ఏప్రిల్ 03 ) తాజా తీర్పు విద్యార్థులలో గందరగోళం కలిగించిందని,ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తానని వాగ్దానం చేసిన ఫీజు రీయింబర్స్ ప్రభుత్వం ఇవ్వకపోతే ముందస్తుగా విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసుకోవడానికి ప్రైవేట్ కలశాల యాజమాన్యాలకు అనుమతి ఇవ్వడం అంటే పేద విద్యార్థుల విద్యపై భారం మోపడమే అవుతుందని విమర్శించారు. కోర్టు ఈ తీర్పు ను సమీక్షించి, ప్రభుత్వం హామీ ప్రకారం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వవలసిన కోరారు. రాష్ట్రంలో సుమారు 10 వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్ నిధులు పెండింగ్ లో ఉన్నాయి. దఫా దఫాలుగా విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇంతవరకు ఆ హామీని అమలు చేయడం లేదని, దీని వలన లక్షలాది విద్యార్థుల విద్యా భవిష్యత్ గందరగోళంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధికి కీలకమైన మానవ వనరులు మీద, విద్యా రంగం మీద ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యహరించేలగా, రాజ్యాంగం విద్యార్థులకి కల్పించిన హక్కులు పరిరక్షించేలా, ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా పాలన చేసే విధంగా న్యాయస్థానాలు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ నిధులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జార్జిరెడ్డి పి డి ఎస్ యు రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందా సురేష్,జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి రాము, జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి మున్సిపల్ పాలకవర్గం ఎన్నిక

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 4, 2026:**

మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ల పరోక్ష ఎన్నికలు నిర్వహించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శనివారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన ఎన్నిక కార్యక్రమానికి బెల్లంపల్లి సబ్ కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు మనోజ్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గం పరీక్ష ఎన్నికకు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండేం దుకు ప్రత్యక్ష ప్రసారం ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎన్నికలు ప్రశాం తంగా జరిగాయని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గా గొడిసెల సంధ్యారాణి, వైస్ చైర్ పర్సన్ గా మిట్టపెల్లి సరిత లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# చిన్నంబావి మండల తైబజార్ గుత్తేదారుగా చారకొండ బాబు



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 4**

చిన్నంబావి మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం తైబజారు వేలంపాట నిర్వహించడం జరుగుతుంది. తేదీ 2026 - 27 సంవత్సరానికి గాను తైబజార్ వేలంపాట నిర్వహించడం జరిగింది. ఈ వేలం పాట తేదీ ఒకటి నాలుగు 2026 సంవత్సరం నుంచి 31/ 3/ 2027 సంవత్సరం వరకు ఈ వేలంపాట గుత్తేదారు చారకొండ బాబు తై బజార్ నిర్వహణ కొనసాగునున్నారు. కావున చిన్నంబావి మండల పరిధిలోని చిరు వ్యాపారస్తులు ప్రభుత్వ స్థలాలలో వ్యాపారం నిర్వహించే ప్రతి ఒక్క వ్యాపారస్తులు తై బజార్ వేలం రుసుము చెల్లించాలని. ఈ వేలం పాట గుత్తేదారు చారకొండ బాబు అన్నారు. 2026 -27 సంవత్సరానికి గాను చిరు వ్యాపారస్తులు థాయ్ బజార్ వేలం పాటకు సహకరించి గ్రామ అభివృద్ధికి సహాయపడడాలని కోరడం జరిగింది.

# తాండ్రగ్రామ అభివృద్ధికి సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి చేస్తున్న సేవలపై కలెక్టర్ ప్రశంసలు

**గ్రామ ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు కీలకం: కలెక్టర్ బాదావత్ సంతోష్**

**-ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**- పునః ప్రారంభం నాటికి పూర్తి చేయాలి,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**


**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 04**

గ్రామ ప్రజల సురక్షిత భద్రతకు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయనినాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.శనివారం కల్వకుర్తి మండలంలోని తాండ్రా గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి,తన సొంత నిధులు 12 లక్షల,50 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన 67 సీసీ కెమెరాలను,గ్రామపంచాయతీ కార్యాలయంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.సీసీ కెమెరాల నీఘాలో గ్రామాలు సురక్షితంగా ఉంటాయన్నారు. నేరాల అదుపునకు సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని తెలిపారు .గ్రామంలో ఒక్క సీసీ కెమెరా వంద మంది భద్రతా సిబ్బందితో సమానమని అన్నారు.తాండ్ర గ్రామ అభివృద్ధికి గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి అందిస్తున్న సేవలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీసీ కెమెరాల నిఘాలో గ్రామాలు మరింత సురక్షితంగా మారుతాయని చెప్పారు. నేరాల నియంత్రణలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని, ఒక సీసీ కెమెరా వంద మంది భద్రతా సిబ్బందితో సమానమని ఆయన పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధికి సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి చేస్తున్న కృషిని కలెక్టర్ ప్రశంసించారు. అలాగే రూ.70 లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలించి, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి



కార్యక్రమాలపై ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులపై కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు .అనంతరం గ్రామంలో 5 కోట్లు రూపాయలతో నిర్మించనున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదువుకున్న పాఠశాల నిర్మాణ పనులను వేగవంతంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంకట గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి,ఇ డబ్ల్యూ ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులు, కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం, సాయి రెడ్డి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఎల్వై వస్తాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఏప్రిల్ 4:**


శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్ల డివిజన్ గౌలిదొడ్డి గ్రామం కేశవనగర్ గ్రౌండ్ లో ఆర్ఎల్వై వస్తాద్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం లో పాల్గొన్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా . కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపు ను సందర్శించి మెడికల్ క్యాంపు లో చేస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించారు.అనంతరం నిర్వాహకులైన రాగం జంగయ్య యాదవ్ మరియు రాగం హరి శంకర్ యాదవ్ లను ప్రశంచించారు ఈ కార్యక్రమంలో అంజమ్మ,దారుగుపల్లి నరేష్,రమేష్ గౌడ్,షామ్లెట్ శ్రీనివాస్, భిక్షపతి ,పరమేష్, బాలకృష్ణ, వెంకట్రెడ్డి, నారాయణ ,నవాజ్ ,బాలమణి, మాధవి,సురేష్ మరియు స్థానికులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి

**- ఐటిడిఏ పీవో బి. రాహుల్**

**భద్రాచలం,ఏప్రిల్04(మీడియా టుడే):**

గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలను సాధ్యమైనంతవరకు పరిష్కరించి అన్ని గ్రామాలకు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటు న్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. శనివారం ఐటిడిఏ సమావేశ మందిరంలో గ్రూప్-1 ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ల రెండు రోజుల శిక్షణ ముగింపు సందర్భంగా ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, పోడు భూముల సమస్యను ఎక్కువ మేరకు పరిష్కరించామని, గిరిజన రైతులకు ఇందిరా సౌర జల విద్యుత్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ అందించేందుకు ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. అలాగే మహిళల ఆర్థికాభివృద్ధి కోసం సోప్ యూనిట్లు, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్ప పువ్వు లడ్డూల తయారీకి ఐటీసీ సహకారంతో బ్రాండింగ్, ప్యాకేజింగ్, డిజైనింగ్ సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహారం, వసతులు అందిస్తున్నామని, మహిళా సంఘాలకు ఆదరణగా భద్రగిరి మార్ట్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.అనంతరం శిక్షణ పూర్తి చేసిన డిప్యూటీ కలెక్టర్లు తమ అనుభవాలను పంచుకుంటూ, గ్రామాల పర్యటనలో గిరిజనుల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు. వికాసం పాఠశాలల్లో చిన్నారులతో కలిసి గడపడం ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు.




దుమ్ముగూడెం మండలం లింగాపూర్ గ్రామంలో మంచినీటి కొరత, పాఠశాలలకు పహరి గోడల లేమి, రైతులకు సాగునీటి సమస్యలు ఉన్నాయని గుర్తిం చామని తెలిపారు. అలాగే పిసా చట్టం అమలులో లోపాలు ఉన్నట్లు గిరిజనులు తెలియజేశారని చెప్పారు.ఈ రెండు రోజుల శిక్షణ ద్వారా గిరిజన ప్రాంతాల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకున్నామని, భవిష్యత్తులో వాటి పరిష్కారానికి కృషి చేస్తామని డిప్యూటీ కలెక్టర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, పివిటిజి అధికారి కన్యా నాయక్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, డి ఎం జి సి సి సమ్మయ్య, ఏపీవో పవర్ వేణు, ఏవో సున్నం రాంబాబు, జేడీఎం హరికృష్ణ, డి టి ఎల్ టి ఆర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నడిగూడెం గ్రామాన్ని నియోజకవర్గం ప్రకటించాలి

**నడిగూడెం ఏప్రిల్ 4 (మీడియా టుడే)-:**



కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా నడిగూడెం మండలాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా ప్రకటించాలని విద్యార్థి నాయకుడు బెల్లంకొండ నవీన్ డిమాండ్ చేశాడు. ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న డీలిమిటేషన్ విధానం శుభపరిణామం అని పేర్కొన్నారు.అదేవిధంగా, చారిత్రక ప్రాధాన్యత కలిగిన నడిగూడెం కోటకు సరైన గుర్తింపు లభించకపోవడం బాధాకరమని తెలిపారు. ఆనాటి నడిగూడెం రాజా నాయని వెంకట రంగారావు ఆస్థానంలో పనిచేసిన పింగళి వెంకయ్య భారత జాతీయ కాంగ్రెస్ సభలో నడిగూడెం కోట నుంచే జాతీయ జెండా రూపకల్పన చేసి సమర్పించిన విషయం గర్వకారణమని గుర్తుచేశారు. అనంతరం ఆ జెండాలో కొన్ని మార్పులు చేర్పులు చేసి మన జాతీయ జెండాగా రూపుదిద్దుకుంది.ఇంతటి గొప్ప చరిత్ర ఉన్న నడిగూడెం మండలానికి ఇప్పటివరకు తగిన ప్రాధాన్యత దక్కకపోవడం విచారకరమని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో నడిగూడెం మండలాన్ని నియోజకవర్గంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ, మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు తన డిమాండ్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు.నడిగూడెం మండలాన్ని నియోజకవర్గంగా ప్రకటిస్తే, భారతదేశానికి జాతీయ జెండా అందించిన ఈ ప్రాంతానికి తగిన గుర్తింపు, ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు

# ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 04**

కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలంఎల్లికల్ గ్రామానికి చెందిన మాడెం పర్వతాలు అకస్మాత్తుగామ్యాక్స్ క్యూర్ హాస్పిటల్ లో చనిపోవడం తో వారి కుటుంబ సభ్యులనుకలసి పరామర్శించినసర్పంచ్ జల్లెల పద్మ కృష్ణయ్య యాదవ్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు లోకేష్ ,పర్వతాలు, మునియా, ఎముకంటి వెంకటయ్య, పరమేష్, శేఖర్, వెంకటయ్య, మరియు వావిళ్ళ శీను ఆడెపు అశోక్ , ఉడుతల భీమయ్య ,బైరాపురం తిరుపతయ్య ,కృష్ణయ్య నావనూలు, కోట్ల బాలకృష్ణ, వసంత సైదులు, వసంత మహేష్,గుండయ్య యాదవ్ బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్‌కి సన్మానం

**నడిగూడెం, ఏప్రిల్ 4 (మీడియా టుడే)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగాజ నడిగూడెం మండల తహసిల్దార్ శ్రీ సూరయ్యకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించడమైనది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి బాలాజీ నాయక్, కోశాధికారి ఎండి ఇబ్రహీం, అసోసియేట్ అధ్యక్షుడు అలుగుబల్లి అప్పారెడ్డి, కార్యవర్గ సభ్యులు డి అంజయ్య, టి వెంకటేశ్వరరావు, వేపూరి రాములు, పందిరి వెంకట్ రెడ్డి, మన్నెం నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు

# అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు

## చడిప్యూటీ మేయర్ ఎమ్మెస్సార్

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి**



గత కొన్ని రోజులుగా ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు డిప్యూటీ మేయర్ ఎం సురేందర్ రెడ్డి తీపి కబురు చెప్పారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు, రాష్ట్ర కోకన్వీనర్ బండి విజయకుమార్ ఆధ్వర్యంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ గండేటి నరసింహులు, రాష్ట్ర కౌన్సిలింగ్ సభ్యులు ఎండి రఫీ, జాతీయ కౌన్సిల్ మెంబర్ పసుపుల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఖాజా మొయినుద్దీన్ శనివారం ఉదయం డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి నివాసంలో కలిసి జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ల విషయమై చర్చించగా సానుకూలంగా స్పందించి, వారం రోజుల్లో అర్హులైన జర్నలిస్టులందరికి డబుల్ బెడ్ రూమ్ లు మరియు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వారం రోజుల్లో కేటాయింపు ప్రక్రియని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# కల్వకుర్తిలో ఘనంగా రన్ ఫర్ జీసస్

### - జెండాఊపి ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ బృంగిరత్నమాల




**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 04**

గుడ్ ఫ్రైడే ఈస్టర్ పండగలను పురస్కరించుకొని కల్వకుర్తి క్రిస్టియన్ యూత్ ఫెలోషిప్ కల్వకుర్తి పట్టణంలో అన్ని సంఘాల పాస్టర్లు నాయకుల ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.మానవాళి రక్షణ కోసం ఈ లోకంలో జన్మించారని,అందరిని సమానంగా చూడాలని ప్రేమ కరుణ భావాలతో మెలగాలని సేవతో ఉండాలని చెప్పిన కరుణామయుడన్నారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన,పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.కాగా ఎంబి చర్చి నుంచి ప్రారంభమైన ఈ రన్ ఫర్ జీసస్ మహబూబ్ నగర్ చౌరస్తా హైదరాబాద్ చౌరస్తా కూరగాయల మార్కెట్ బస్టాండ్ నుంచి ఎంబి చర్చి వరకు చేరుకుంది,కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,వివిధ సంఘాల పాస్టర్స్, నిర్వహణ కమిటీ సభ్యులునేరటి రవి, నందు ,యోహాను,శ్రీకాంత్, చింటు, జాయ్,అనేక చర్చల నుంచి క్రైస్తవులు వందలాది మంది పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా రన్ ఫర్ జీసస్ ప్రపంచ శాంతి ర్యాలీ

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : ఖమ్మంలో రన్ ఫర్ జీసస్ , ప్రపంచ శాంతి ర్యాలీ ఘనంగా జరిగింది. ఖమ్మం పట్టణంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం కో ఆర్డినేటర్ చల్లగుండ్ల రమేష్ బాబు ఆహ్వాన కమిటీ సభ్యులు పి.జేకర్యా , సత్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆఫీసు ఇంచార్జీ తంబూరు దయాకర్ రెడ్డి జెండా ఊపి ర్యాలీనీ ప్రారంభించినారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం , యేసు ప్రభువు ఇచ్చే శాంతి మన దేశానికి కావాలి అని కోరుతు, క్రైస్తవులందరూ ఏకముగా ఉండాలని, క్రైస్తవులను అభినందిస్తూ మేము ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటామని, క్రైస్తవులందరి కీ ఈస్టర్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. కతోలిక బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మానవాళికి యేసు మాత్రమే శాంతి నిచ్చాడని, మానవులంతా యేసు ఇచ్చే శాంతిని కోరుతూ కలిసి మెలిసి ఉండాలని కోరారు. ఖమ్మం పట్టణమే కాక చుట్టుపక్క మండలాల క్రైస్తవులందరూ కదిలి వచ్చారు. సమైక్యత కలిగి వేలాది మంది ప్రజలు తరలి వచ్చి శాంతి ర్యాలీలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . క్రైస్తవ రాజకీయ నాయకులు పల్లా రాజశేఖర్ ( సిఎస్ఐ పీస్ కమిటీ చైర్మన్ ) , బొమ్మెర రామ్మూర్తి ( ఖమ్మం జిల్లా క్రైస్తవ నాయకులు ) పాల్గొని ప్రజలు శాంతి కలిగి మత సామరస్యతను కాపాడాలని వ్యక్తపరిచినారు. పలువురు క్రైస్తవ పెద్దలు , నాయకులు పాల్గొని ప్రపంచ శాంతి కోసం ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రఘునాథ పాలెం , పాలేరు నియోజకవర్గం , ఖమ్మం రూరల్ మండలం నుండి ప్రజలు పెద్ద



సంఖ్య లో పాల్గొన్నారు . ఈ ర్యాలీ వేల మందితో పెవిలియన్ గ్రౌండ్ నుండి జడ్పీ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ కాలేజ్ గ్రౌండ్ వరకు కొనసాగింది . ఈ కార్యక్రమములో నిర్వహణ కమిటీ సభ్యులు ఆర్.సి.యం చర్చి జనరల్ సెక్రటరీ ఫాదర్ శౌరి , ఏర్పుల ప్రభాకర్ రావు (హెబ్రోన్ చర్చి ఎల్డర్) , పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ లు కొమ్ము బాబురావు , పాల్ సంజీవరావు , రమేష్ పాల్ , పాస్టర్ ఆడమ్, నేలాల బాలస్వామి (సుజనరాయ్ మినిస్ట్రీస్) , బి వి రత్నం (పాలేరు అధ్యక్షులు ) సామ్యూల్ పిన్ని , చిన్ని డేవిడ్ , జీవ రత్నం , సుందర్ రావు , సంతోష్ కుమార్ , అబ్రాహాము , ఫాదర్ ఐజెక్ , విజయ్ , ప్రసాద్ , యోహాను , విలియం కెరీ , సురేష్ , రవి కిరణ్ , శ్యామ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్యం లక్ష్యం

### కలెక్టర్ అంకిత్ - ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెంచాలి

### వైద్యులు సమయపాలన పాటించి మెరుగైన సేవలు అందించాలని ఆదేశం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్04(మీడియా టుడే):**

జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యశాఖ అధికారులతో కలిసి ఆసుపత్రుల పనితీరు, అభివృద్ధి పనులు, ఆరోగ్యశ్రీ సేవలపై సమగ్రంగా చర్చించారు.ఆసుపత్రుల్లో కొనసాగుతున్న నిర్మాణాలు, మరమ్మత్తుల పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సిబ్బంది కొరత, వైద్యుల లభ్యత వంటి సమస్యలను పరిష్కరించి, ప్రతి ఆసుపత్రిలో అవసరమైన సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యులు సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో మరుగుదొడ్ల మరమ్మత్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రుల్లో మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై విశ్వాసం పెంచేందుకు అందిస్తున్న అత్యాధునిక వైద్య సేవలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.సాధారణ ,సిజేరియన్ ప్రసవాల వివరాలను సమీక్షిస్తూ, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని తెలిపారు. ప్రతి ఆసుపత్రిలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ తగిన శానిటేషన్ సిబ్బంది ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్లడ్ బ్యాంకుల పనితీరు, రక్త నిల్వలను సమీక్షించి అత్యవసర పరిస్థితుల్లో ఎటువంటి లోటు లేకుండా చూడాలని సూచించారు.అదేవిధంగా ప్రైవేటు స్కానింగ్ సెంటర్లపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, జిల్లాలో నమోదవుతున్న సికిల్ సెల్ అనీమియా కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అధిక కేసులు ఉన్న మండలాలు, పరీక్షల నిర్వహణ, కిట్ల లభ్యతపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను కోరారు ఈ సమావేశంలో డిసిహెచ్ఓ రవిబాబు , ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అనసూయమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

### జూలకంటి రంగారెడ్డి

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 4 )**




గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో తెలంగాణ పోరాట యోధురాలు అనసూయమ్మ సంతాప సభ సిపిఎం మండల కార్యదర్శి యాకూబ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ నైజాం, రజాకార్ల నిర్బంధ పాలనలో అనసూయమ్మ అన్యాయాలకు ఎదురొడ్డి పోరాడిన ధైర్యవంతురాలని కొనియాడారు. భర్త సీతారామయ్యకు అండగా నిలిచి, కష్టనష్టాలను భరించి ఉద్యమానికి సేవలందించారని తెలిపారు. ఆమె జీవితం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ మాట్లాడుతూ తీవ్ర నిర్బంధాల మధ్య పోలీసులు, మిలటరీ వేధింపులను ఎదుర్కొన్నప్పటికీ ఉద్యమం పట్ల అంకితభావంతో నిలిచిన మహోన్నత మహిళ అనసూయమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వారిపల్లి శేఖర్‌రావు, ములక లపల్లి రాములు, సిపిఐ ఎంఎల్ నాయకులు పోటు లక్ష్మయ్య, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్లావల రాములు, మాజీ సర్పంచులు మేకల నాగేశ్వరరావు తదితరులు, కుటుంబ సభ్యులు అరుణ, అనంత ప్రకాష్, పల్లె వెంకట్‌రెడ్డి, కొదమగుండ్ల నగేష్, ఎస్కే సైదా, ముత్యాలు, మేదరమట్ల వెంకటేశ్వరరావు, రాములు, పి హుస్సేన్, తుమ్మల సైదయ్య, అంబటి బిక్షం, యానాల బిక్షమయ్య, సుశీల, అర్జున్, దోసపాటి బిక్షం, సుధాకర్, ఏనాల సోమయ్య, రాయిరాల శ్రీనివాస్, హేమగాని వెంకటేశ్వర్లు, సారెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కోదాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్



**కోదాడ, ఏప్రిల్ 04 (మీడియా టుడే)-:**
ప్రజాసేవ చేయటంలో ఎప్పుడు ముందుండే కోదాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ మరోకసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం రాత్రి సుమారు 10:30 గంటలకు విజయవాడ నుండి హైదరాబాద్ వైపుకు వాటర్ బాటిల్ ల లోడుతో వెళు_న్న మినీ ట్రాలీ వాహనం మునగాల మండలం ముకుందాపురం గ్రామం వద్ద ఒకసారిగా వెనక టైరు పగిలి పోవడంతో ట్రాలీ అదుపుతప్పి బోల్తా కొట్టింది,మార్కెట్ కమిటీ చెక్ పోస్ట్ తనిఖీ లో భాగంగా అటువైపుగా వెళు_న్న మార్కెట్ చైర్ పర్సన్ పడిపోయిన ట్రాలీని స్వయంగా అక్కడున్న వాహనదారులు స్థానికుల సహాయంతో బోల్తా కొట్టిన వాహనాన్ని లేపి రోడ్డు పక్కకు జరిపి చల్లాచదురుగా హైవేపై పడ్డ వాటర్ బాటిల్ కాటన్ లను తీసివేసి రాకపోకలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. ప్రమాదంలో డ్రైవర్ కు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అతనికి ధైర్యం చెప్పారు. మహిళా చైర్మన్ అయినప్పటికీ రాత్రి వేళలో ఆపదలో ఉన్న వారికి సహాయం చేయటం పట్ల అక్కడున్న స్థానికులు వాహనదారులు చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్ ల ను అభినందించారు.

## షాలోమ్ పాస్టర్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'రన్ ఫర్ జీసస్'




**మందమర్రి / మీడియా టుడే,ఏప్రిల్ 4,2026:**
మందమర్రి షాలోమ్ పాస్టర్ ఫెలోషిప్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక దొర్ల బంగ్లా ఆవరణం నుండి ప్రారంభమై పట్టణంలో పలు విధులలో సాగుతూ పాత బస్టాండ్ వద్ద గల ఫ్లైఓవర్ బ్రిడ్జి నందు ముగించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు ఏలీయా మాట్లాడుతూ పట్టణంలోని క్రైస్తవులు,పాస్టర్ల ఆధ్వర్యంలో ఈ విజయోత్సవ కార్యక్రమం నిర్వహించామన్నారు.క్రీస్తు ప్రపంచమానవాళి కొరకు సిలువలో ప్రాణం విడిచి తిరిగి మృత్యుంజ యుడై లేచాడని తెలియజేయుటకు,సమాజ ఐక్యతను తెలియజెప్పుటకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమము నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ ఫెలోషిప్ దైవజనులు జాన్ ప్రసాద్,ఆనంద్,విజయ్,జూపక సాల్మోన్,జెర్మీయా,ఉపేందర్ సాల్మోన్ లు పాల్గొన్నారు.

## సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్ విధానాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

**- కల్వకుర్తి డిఎస్పి సాయి రెడ్డి వెంకట్ రెడ్డి**




**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 04**
కల్వకుర్తి డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ డిపార్ట్మెంట్లో ప్రవేశపెట్టిన అటువంటి"సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్" విధానాన్ని ప్రజలు అందరూ వినియోగిం చుకోవాలని కల్వకుర్తి డిఎస్పి సాయిరెడ్డివెంకటరెడ్డితెలిపారు.పోలీస్ డిపార్ట్మెంట్లో ఈ కొత్త విధానాన్ని ఎవరైనా బాధితులు నేరుగా పోలీస్ స్టేషన్కు రాకుండా వాళ్లకు నచ్చిన ప్రదేశంలో,లేదా వారిఇంటి వద్ద నుంచి ఫిర్యాదు ఇవ్వడానికి పోలీసువారిని కోరితే,పోలీసు అధికారులు బాధితుల వద్దకు వెళ్లి ఆ ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేసి,ఫిర్యాదుదారులకు ఉచితంగా ఎఫ్ ఐ ఆర్ కాపీను ఇవ్వడం జరుగుతుంది.బాధితులపై లైంగిక దాడులు కానీ,హత్యలు, దాడి చేయడం,చిన్న పిల్లలపై,మహిళలపై జరిగే నేరాలు, అట్రాసిటీ కేసులు గురించి, వికలాంగులు మహిళలు,చిన్నపిల్లలు ఎవరైనా నేరం గురించి పోలీస్ స్టేషన్ కి రాలేని వారు 100కు డయల్ చేసినచో పోలీసు అధికారులు మీ ఇంటి వద్దకు వచ్చి ఫిర్యాదు స్వీకరించి కేసులు నమోదు చేయడం జరుగుతుంది .జనవరి నెల నుంచి ఇప్పటి వరకు కల్వకుర్తి డివిజన్ పరిధిలో 5 కేసులు బాధితుల ఇంటికి వెళ్లి పిర్యాదు స్వీకరించి కేసులు నమోదు చేయడం జరిగింది.కాబట్టి ఈ కొత్త విధానాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలని కల్వకుర్తి డిఎస్పీ సాయి రెడ్డి వెంకట్ రెడ్డి మీడియాకు తెలియజేయడం జరిగింది.

## ఆలయ అభివృద్ధికి 51 వేల రూపాయల విరాళం



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర ఏప్రిల్ 04**
అహ్మద్గూడ శ్రీదాసంజనేయ దేవాలయ అభివృద్ధికి కీసర మాజీ ఎంపీపీ రామారం సుజాత కుమారుడు రామారశీ ప్రదీప్ 51000 రూపాయలు విరాళముగా అందించారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేయగా, వారి కుటుంబానికి శ్రీదాసంజనేయ స్వామి వారి ఆశీర్వాదములు ఉండాలి అని కమిటీ తరుపున వారికుటుంబానికి ధన్యవాదములు తెలియజేశారు.

## కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ముకురాల తిరుపతి రెడ్డిని నియమించాలి



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 04**
కల్వకుర్తి మండలంలో ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ కమిటీలు అందరికీ తెలిసిన విషయమే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బెక్కెర బాల్ రెడ్డినీ ప్రకటించినందుకు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ముకురాల తిరుపతిరెడ్డి ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఆయన వెంట ఉన్న కిసాన్ సెల్ మండల వివిధ గ్రామాలకు చెందిన రైతులు మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడి పని చేస్తున్నటువంటి ముకురాల తిరుపతిరెడ్డి నీ కల్వకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించాలని ఆయా గ్రామాల ప్రజలు రైతులు కిసాన్ సెల్ గ్రామ కమిటీల నాయకులు కోరారు.శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం ఒక సైనికులు లాగా పని చేస్తున్నటువంటి కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి నీ అధిష్టానం గుర్తించి కల్వకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడుగా నియమిస్తే మును ముందు కూడా పార్టీ కోసం తన సేవలు ఎల్లవేళలా ఉంటాయని ఆయన అభిమానులు తెలిపారు.ఆయన గత ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామంలో కమిటీలు వేస్తూ 6గ్యారంటీల సంక్షేమ పథకాలపై ప్రతి గ్రామంలో తిరుగుతూ కిసాన్ సెల్ గ్రామ కమిటీలు వేస్తూ.రైతులను ప్రోత్సహిస్తూ.ప్రతి గ్రామంలో ఉండే కార్యకర్తలకు ధైర్యం కల్పిస్తూ.కాంగ్రెస్ పార్టీ పైన కార్యకర్తలకు అవగాహన తెలియపరుస్తూ.పార్టీ కోసం పని చేశారని ఆయా గ్రామాలకు చెందిన కిసాన్ సెల్ కమిటీల రైతులు ఈ సందర్భంగా తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఇప్పటికైనా తిరుపతిరెడ్డి.చేస్తున్నటువంటి సేవలు గుర్తించి.కల్వకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పదవి ఇవ్వాలని.ఆయా గ్రామాలకు చెం?

## అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ**

**మునగాల ఏప్రిల్ 4 మీడియా టుడే:-**
మునగాల మండలం పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన.. ఆరోగ్య లక్ష్మి నూతన కమిటీని ఏర్పాటు. చేయడం జరిగింది . ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. బాలింతలు గర్భిణీలు ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రభుత్వం అందించే బలవర్ధక ఆహారం మరియు పౌష్టికాహారాన్ని సమర్ధవంతంగా వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని... .. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని .. అంగన్వాడి సెంటర్లకు. కావలసిన ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయడమే కాకుండా. .. గర్భిణీలకు బాలింతలకు. మంచి పౌష్టికాహారాన్ని అందిస్తుందని అలాగే చిన్న పిల్లలకు గుడ్లు బాలామృతం తదితర ఆహారాన్ని అందిస్తూ. పిల్లలకు చిన్నతనం నుంచే. మంచి ఆరోగ్యాన్ని అందించేందుకు కృషి చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని. .. అలాగే గ్రామంలో ఉన్న. ప్రైమరీ హై స్కూల్.ను. బలోపేతం చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు దుస్తులను. రెండు జతల బూట్లను ఉచితంగా అందించడంతోపాటు అల్పాహారం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తుందని కావున నర్సరీ నుంచి ఐదవ తరగతి వరకు విద్యార్థులను ఇతర ప్రైవేటు పాఠశాలకు. పంపి వేల రూపాయల ఫీజులను కట్టి ఆర్థికంగా నష్టపోకుండా ఇలా ప్రభుత్వ పాఠశాలలకు పంపి ఉన్నతమైన. విద్యను. అందించేందుకు కృషి చేయాలని.... అలాగే. గ్రామస్తులు అనారోగ్య సమస్యలు వస్తే ప్రైవేటు



హాస్పటల్ కి వెళ్లకుండా ప్రభుత్వ హాస్పిటల్ కు. వెళ్లి ఉచిత వైద్యం మరియు అవసరమైన మందులను పొందాలని నేడు ప్రైవేటు కార్పోరేట్ హాస్పిటల్ కి దీటుగా. ప్రభుత్వ హాస్పిటల్లో మంచి సదుపాయాలు ఉన్నాయని. నాడు నేను రాను బిడ్డ. సర్కారు దవాఖానకు. అన్నారు నేడు మేము పోము బిడ్డ ప్రైవేట్ దవాఖానకు అనే పరిస్థితి ఉందని ప్రతి ఒక్కరు ప్రైవేటు వైపు వెళ్లకుండా ప్రభుత్వం ఉచితంగా అందించే నాణ్యమైన విద్య వైద్యమును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు అంగన్వాడి కార్యకర్త ఉమా. ఏఎన్ఎం రమణ ఆశా కార్యకర్త అంగన్వాడి ఆయా. గ్రామానికి చెందిన బాలింతలు గర్భిణీలు మహిళలు పాల్గొన్నారు

## నూతన మున్సిపాలిటీలలో అభివృద్ధిని పరుగులు పెట్టించండి

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 4**
నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటీలలో అభివృద్ధిని పరుగులు పెట్టించాలని.. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు రూపకల్పన చేయాలని మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఐదు మున్సిపాలిటీల మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కమిషనర్లతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు మున్సిపాలిటీలకు 15 కోట్ల రూపాయల చొప్పున 75 కోట్ల రూపాయలు మంజూరు కావడంతో పాటు.. టెండర్ల ప్రక్రియ సైతం పూర్తి కావచ్చిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా ప్రతి వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని కోరారు. అతి త్వరలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు స్థానిక పరిశ్రమల యాజ మాన్యాలు, బిల్డర్ల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వంద శాతం పన్నులు వసూలు చేయాలని కోరారు. రాష్ట్ర రాజధానికి సమీపంలో ఐదు మున్సి పాలిటీలు ఉండటం మూలంగా శాంతిభద్రతలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డుతో పాటు ముఖ్య కేంద్రాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కమిషనర్లను ఆదేశించారు. అభివృద్ధి పనుల రూపకల్పన, నిధుల కేటాయింపులు, ఖర్చుల్లో పూర్తి పారదర్శకత అవలంబించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు కుమార్ గౌడ్, జనార్ధన్, సుష్మ, ప్రమీల, సుమలత, కమిషనర్లు దశరథ్, వెంకటరామయ్య, తిరుపతి, అజయ్ రెడ్డి, వెంకట కిషన్, వైస్ చైర్మన్లు సంధ్య గోవర్ధన్ రెడ్డి, మహేందర్ గౌడ్, హరీష్ రెడ్డి, డిఈ వెంకటరమణ, కౌన్సిలర్ అంతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవస్థలకు కాకుండా, వ్యక్తులకు లాభం చేకూర్చారు

**గత ప్రభుత్వంలో మైనార్టీ నిధుల దుర్వినియోగం**

**సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మైత్రి యాదయ్య ఆరోపణ**

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**
గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక రకాలుగా నిధులు దుర్వినియోగం అయ్యాయని కాంగ్రెస్ నాయకుడు మైత్రి యాదయ్య ఆరోపించారు. అందులో భాగంగా వీరన్నపేట్ డబుల్ బెడ్ రూమ్ ల దగ్గర్లో మైనారిటీ గురుకుల సొంత భవనం నిమిత్తం గతంలో నాలుగు ఎకరాల భూమిలో నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, అట్టి నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని అన్నారు.



కొంతమంది వ్యక్తులకు ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో సొంత భవనం నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసి మైనారిటీ విద్యార్థులకు కిరాయి భవనాలలో కొనసాగించేటట్లు ఆసక్తి చూపారని ఆయన ఆరోపణ చేశారు. మైనార్టీ విద్యార్థుల సొంత భవనం నిర్మాణాన్ని పూర్తి చేయకుండా విస్మరించారని అన్నారు. మైనారిటీల కొరకు కేటాయించిన భూమిలో పునాది మరియు పిల్లర్స్ వరకు నిర్మించారు. గత ప్రభుత్వంలో మైనారిటీ నిధులు దుర్వినియోగం పై సమగ్ర విచారణ జరగాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బండారు

**మీడియా టుడే మధిర:**



రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఏఎంసీ చైర్మన్ బండారు నరసరావు పేర్కొన్నారు.మధిర మార్కెట్ యాడ్ లో పిఎసిఎస్ మధిర స్థానిక చైర్పర్సన్ సామినేని సుజాత తో కలిసి మొక్కజొన్నల కేంద్రాన్ని శనివారం ప్రారంభించిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు త్రిమూర్తులు ఇచ్చిన మాట ప్రకారం రైతులు ఆరుగాలం పండించిన ప్రతి గింజను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనడం జరుగుతుందని మొక్కజొన్న రైతులు ఎవరు నిరాశ చెందవద్దని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఏవో సాయి దీక్షిత్, సీఈవో శ్రీనివాసరావు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,మాజీ ఏఎంసీ చైర్మన్ చావా రామకృష్ణ,వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, కర్నాటి రామారావు, శ్రీనివాసరెడ్డి, అనుమోలు వెంకట కృష్ణారావు, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి,తలపరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రధాన ప్రతిపక్ష నేత ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండించిన మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మీడియా టుడే ఏప్రిల్ 04:**



గజ్వేల్‌లో ప్రధాన ప్రతిపక్ష నేత తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ తీవ్రంగా ఖండించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల కార్యాలయాలపై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ విభేదాలు హింసకు దారి తీయకూడదని ఇలాంటి ఘటనలు జరగడం సరైంది కాదని ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతినిధుల కార్యాలయాల భద్రత బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. పోలీసులు చట్టాన్ని కాపాడాల్సింది పోయి కాంగ్రెస్ కు,ప్రైవేట్ సైన్యంలా వ్యవహరించడం దుర్మార్గం దాడులకు పాల్పడుతున్న మూకలను పోలీసులు ఎందుకు అడ్డుకోవడం లేదు. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తాయని భవిష్యత్తులో,పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు,యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్ క్యాంపు కార్యాలయం పై దాడి హేయమైన చర్య.

**దోషులను శిక్షించాలి - పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**


**మణుగూరు ,ఏప్రిల్04(మీడియా టుడే):**




తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడి దుర్మార్గం..ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని ,మాజీ సీఎం క్యాంపు ఆఫీసు కు కూడా రక్షణ ఇవ్వలేని స్థితిలో మన పోలీసులు ఉన్నారు అంటూ పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు విమర్శించారు. దాడి చేస్తున్నప్పుడు చోద్యం చూసిన పోలీసులు , ఇప్పటికైనా కేసులు నమోదు చేయాలని ,దోషులను శిక్షించాలని అన్నారు.దాడి జరుగుతున్నప్పుడు అక్కడే ఉన్న పోలీసులు కనీసం అడ్డుకోకపోవడం సరైందనికాదని ,కాంగ్రెస్ కు రోజులు దగ్గరపడ్డాయి అందుకే రెచ్చిపోతున్నారన్నారు.అభివృద్ధి చేస్తారని ప్రజలు అధికారం ఇస్తే, మీరు అరాచకాలు చేస్తున్నారని విమర్శించారు .కూల్చుడు, కూలగొట్టుడు, దాడి చేసుడే రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యం వచ్చేది మా బీఆర్ఎస్ ప్రభుత్వమే వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం.మాకు అభివృద్ధి చేయ్యడమూ తెలుసు, అరాచక శక్తులను కట్టడి చేయ్యడమూ తెలుసు.ఖబర్దార్ కాంగ్రెస్ నాయకులారా అభివృద్ధి చేతకాక ప్రతిపక్షాలపై దాడి చేస్తున్నారు. ప్రజల ఆస్తులపై పాలకులే దాడులు ఇంతకంటే దారుణం ఏముంది అని విమర్శించారు.ఇది ప్రజాస్వామ్యం పై జరిగిన దాడి పాలకులు సిగ్గుపడాలి అని కాలం గడుస్తుంటే రేవంత్ సైన్యంలో గుబులు పుడుతుంది ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజల్లో పలచనవుచున్న నాయకులు కార్యకర్తలు అందుకే ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు .ప్రతిపక్షాలపై దాడులు హీరో ఇజం కాదు ప్రజలకు ఇచ్చిన ఆరోగ్యార ంటీలు అమలు చేసి చూపెట్టండి.ఇటువంటి దాడులకు అదిరేది బెదిరేది లేదు దాడి చేసిన గుండాల భవితేవ్యం కాలమే నిర్ణయిస్తుందని తెలియజేశారు.

## మందులపల్లి వ్యవసాయ మార్కెట్ నందు మొక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మీడియా టుడే ఖమ్మం జిల్లా ప్రతినిధి :**



వ్యవసాయ మార్కెట్ కమిటీ మద్దులపల్లి మార్కెట్ యార్డ్ నందు మార్క్ ఫెడ్ వారి సౌజన్యంతోప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎదులాపురం వారి ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఎ ఎం సి మద్దులపల్లి మార్కెట్ యార్డ్ నందు ఈరోజు చైర్మన్ బైరు హరినాథ్ బాబు ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో డి ఎం ఓ అలీం ,డీసీఓ గంగాధర్ ,డీఎమ్ మార్క్ ఫెడ్ సునీత ,ఏ ఓ మరియు సొసైటీ సీఈఓ , స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ మరియు రైతులు ప్రజా ప్రతినిధులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బాధ్యులతో ఐడీఓసీలో సమావేశం**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే , ఏప్రిల్ 04** : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులను కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. యాసంగి సీజన్ సందర్భంగా జిల్లా లోని 22 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 93 వద్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనుండగా, సంఘాల కార్యదర్శులు, సెంటర్ల ఇంచార్జిలు, ట్యాబ్ ఆపరేటర్లతో కొనుగోలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం అదనపు కలెక్టర్ శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్నీ రకాల మౌళిక సదుపాయాలను కల్పించాలని, కొనుగోలు కు సంబంధించిన పరికరాలను సమకూర్చుకోవాలని, నిబంధనల ప్రకారం దాన్యం కొనుగోలు చేయాలని సూచించారు ఈ నెల మొదటి వారంలో కేంద్రాలు ప్రారంభించాలని, అవసరమైన గన్ని బ్యాగ్స్ సమకూర్చాలని, కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యం తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు.శిక్షణలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, జిల్లా మేనేజర్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 30 వరకు సాగర్ నీటిని విడుదల చేయండి

**అధికారులకు సిపిఐ వినతి**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో ఏప్రిల్ 30 వరకు సాగర్ నీటిని విడుదల చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు నేతృత్వంలో నాగార్జున సాగర్ చీఫ్ ఇంజనీర్ మంగళ పూడి వెంకటేశ్వర్లుకు శనివారం ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు -ఎడమ కాలువ పరిధిలో సుమారు రెండున్నర లక్షల ఎకరాలు సాగవుతుందని తెలిపారు. రెండవ పంటగా సాగు చేసిన వరి, మొక్కజొన్న, మిర్చితో పాటు ఇతర పంటలకు ఈనెలాఖరు వరకు సాగునీరు అవసరం ఉందన్నారు. వారబంధి లేదా నీటి విడుదల పరిమాణాన్ని తగ్గిస్తే చివరి ఆయకట్టుకు నీరందక రైతులు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. ఏప్రిల్ చివరి వరకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయాలని కోరారు. దీనికి సిఈ స్పందిస్తూ నీటి అవసరాలు ఉన్న మాట వాస్తవమేనని ఉన్నతాధికారులతో



మాట్లాడి ఈనెలాఖరు వరకు సాగునీటిని అందించే ప్రయత్నం చేస్తామని, పంటలను కాపాడతామని తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, రైతు సంఘం నాయకులు నంబూరి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# వెంకట ప్రసాద్ కోలుకొని రెజ్లింగ్ లో సత్తా చాటాలి

**టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు**



**కొత్తగూడెం : ఏప్రిల్ 4 (మీడియా టుడే )**

చత్తీస్గడ్ రాష్ట్రంలో గత నెల 28న ప్రారంభమైన ఖేలో ఇండియా ట్రైబల్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా క్రీడాకారుడు వెంకటప్రసాద్ పలు విభాగాలలో సత్తా చాటి రెండు రౌండ్లు క్రీడాకారులపై ఆధిపత్యం సాధించి గెలుపొందగా క్వార్టర్ ఫైనల్ రౌండ్ పోటీలో తలపడుతుండగా కాలి మణికట్టు వద్ద ఫ్యాక్చర్ అవడంతో చతిస్గడ్ రాష్ట్రం రాయపూర్ లో శస్త్ర చికిత్స పూర్తిచేసుకుని చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు నాగ సీతారాములు వెంకటప్రసాదను తన ఇంటికి వెళ్లి పరామర్శించారు.వెంకట ప్రసాద్ ఇటీవల కాలంలో అనేక జాతీయ స్థాయిలో జరిగిన యూనివర్సిటీస్ రెజ్లింగ్, ఫెడరేషన్ కప్, జాతీయ సాయి సీనియర్స్, పలు రెజ్లింగ్ పోటీలలో సత్తా చాటి అనేక పతకాలు బహుమతులు గెలుపొందడం ద్వారా జాతీయ స్థాయిలో జిల్లా కీర్తిని చాటిన వెంకట ప్రసాద్ త్వరగా కోలుకుని మళ్లీ రెజ్లింగ్ పోటీలలో పాల్గొని సత్తా చాటి పతకాలు సాధించడం ద్వారా జిల్లా కు పేరు ప్రఖ్యాతులను తీసుకురావాలని నాగ సీతారాములు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్, ఉపాధ్యక్షుడు ఆదినారాయణ, కోచ్ లో సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# సురక్షిత సమాజంకోసం సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి

**ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ - ఒక్క సీసీ కెమెరా 100 పోలీసులతో సమానం**

**నేరాల నియంత్రణలో,కేసుల చేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే , ఏప్రిల్ 04**

సమాజ భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అత్యంత అవసరమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని,ఒక్క సీసీ కెమెరా100 మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని అన్నారు.. రుద్రంగి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 24 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి 24 కెమెరాలు ఏర్పాటు చేసిన మార్గం గోపిని జిల్లా ఎస్పీ, ప్రభుత్వ విప్ అభినందించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ. ..గతంతో పోల్చితే ప్రస్తుతం పోలీసింగ్‌లో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పోలీసు శాఖ నేరాల నియంత్రణలో ముందుకు సాగుతోందన్నారు.నేరాలను ముందుగానే నివారించడంతో పాటు,కేసుల చేదనలో కూడా సీసీ కెమెరాలు ఎంతో సహాయపడతాయన్నారు .ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...సీసీ కెమెరాలు నేరాలను అరికట్టడమే కాకుండా, జరిగిన ఘటనలపై వేగంగా దర్యాప్తు చేయడంలో కూడా ఎంతో ఉపయోగపడు తున్నాయన్నారు ప్రజల సహకారంతో ప్రతి గ్రామం, ప్రతి వీధిలో సీసీ కెమెరాల ఏర్పాటు జరిగితే సమాజం మరింత సురక్షితంగా మారుతుందని అన్నారు మండల ప్రజల,ప్రయాణికుల సౌకర్యార్థం రుద్రంగి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్ స్టాండ్‌ను ప్రారంభించారు. ఈబస్ స్టాండ్ ప్రారంభంతో మండలంలోని ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయని గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వెళ్లే ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు సురక్షితం గా ప్రయాణం చేసేందుకు పోలీస్ శాఖ సమర్థవంతమైన రక్షణా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాస్, సి.ఐ వెంకటేశ్వర్లు,తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్,ఎస్.ఐలు మోతిలాల్, రమేష్,సర్పంచ్ నారాయణ, ఉపసర్పంచ్ అభిలాష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సౌకర్యవంతమైన రవాణా కోసం సీసీ రోడ్ల నిర్మాణం

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 04:**



కొడకండ్ల మండల పరిధిలోని నరసింగాపురం గ్రామం స్థానిక సర్పంచ్ గోపాలదాసు లలిత వెంకటయ్య మరియు మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో గౌరవ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లే రోడ్లు మౌలిక వసతులు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సౌకర్యవంతమైన రవాణా కోసం సీసీ రోడ్ల నిర్మాణం ఉపయోగకరమని భవిష్యత్తులో మరిన్ని చేపట్టేందుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ వల్లబోజు రమేష్,గ్రామ ఉపసర్పంచ్ కప్పల రంగయ్య, మండల యువజన అధ్యక్షులు యాకేష్ యాదవ్, అందె య్యాకయ్య,వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఉదయం 9-00 గంటలకు ఎన్టీఆర్ సర్కిల్ బైపాస్ రోడ్ లో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలల అలంకరణ.**

**ఉదయం 10-30 గంటలకు అంబేద్కర్ భవన్‌లో జయంతి కార్యక్రమం.**

**మీడియా టుడే ఖమ్మం జిల్లా ప్రతినిధి :**



నేడు (ఆదివారం) జిల్లా కేంద్రంలో నిర్వహించు స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలలో ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు ఎన్టీఆర్ సర్కిల్ బైపాస్ రోడ్ లో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఉదయం 9-00 గంటలకు పూల మాల అలంకరణ, ఉదయం 10-30 గంటలకు ఇల్లందు క్రాస్ రోడ్డు వద్దనున్న అంబేద్కర్ భవన్ లో నిర్వహించు డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి ఉత్సవాల్లో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల ఫాసిస్టు దాడిని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**తెలంగాణా సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి క్యాంపు ఆఫీసుకు రక్షణ ఇవ్వలేని స్థితిలో ఉన్న పోలీసు వ్యవస్థను చూసి సిగ్గుపడుతున్నాను.**

**దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై, దాడి చేస్తున్నప్పుడు చోద్యం చూసిన పోలీసుల పై కేసులు నమోదు చేసి శిక్షించాలి.**

**మీడియా టుడే ఖమ్మం జిల్లా ప్రతినిధి :**



ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకోలేని కాంగ్రెస్ నాయకులు గోడల మీద బలవంతంగా ఫోటోలు పెట్టడం ద్వారా గుర్తింపు రాదు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం మీ అరాచక సంస్కృతికి అద్దం పడుతుంది. ప్రజాప్రతినిధులకు క్యాంప్ ఆఫీసులు కట్టి వారి ఆత్మగౌరవాన్ని పెంచింది కేసీఆర్ .కానీ వాటిని ధ్వంసం చేస్తూ తెలంగాణ గౌరవాన్ని దిగదార్చుతున్నది అధికార కాంగ్రెస్.ప్రధాన ప్రతిపక్ష నాయకుడి క్యాంప్ ఆఫీసుపై దాడి జరుగుతుంటే చోద్యంగా చూసిన పోలీసు యంత్రాంగం. ఒక ప్రధాన ప్రతిపక్ష నాయకుడి క్యాంప్ ఆఫీస్ కు రక్షణ లేకపోతే, ఈ రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి?స్వయంగా హోంశాఖ చూస్తున్న ముఖ్యమంత్రి ఈ దాడికి బాధ్యత వహించాలి. రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి.ఈ ఘటనపై రాష్ట్ర డిజిపి స్పందించి దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రేక్షకపాత్ర వహించిన పోలీసుల పై చర్య తీసుకోవాలి.

## నూతన నియామకం



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 4:**

రాయికల్ మండలంలో ధర్మజాగరణ సమితి సమావేశం శనివారం నిర్వహించారు. ఇందులో ధర్మ జాగరణ ఆదిజాంబవ ప్రాంత పరియోజన ప్రముఖ్ లక్ష్మీనారాయణ స్వామి పాల్గొని రాయికల్ మండల, పట్టణ కమిటీని నియమించారు. మండల ఆదిజాంబవ ప్రముఖ్ గా జాగర్ల గంగాధర్ ను, పట్టణ ఆదిజాంబవ ప్రముఖ్ గా మారంపెల్లి సాయిలును నియమించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పరియోజన ప్రముఖ్ కాయితి గంగాధర్, మండల ప్రముఖ్ సురేందర్, సిద్ధం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు శుభవార్త

# సహజ మరణానికీ 10 లక్షల ఉచిత బీమా

**యాజమాన్యం చొరవతో యూనియన్ బ్యాంక్ నిర్ణయం - ఈ నెల 1 వ తేదీ నుండి అమలు**

**మణుగూరు ,ఏప్రిల్04(మీడియా టుడే):** ఇప్పటివరకు సింగరేణిలో కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని అమలు చేస్తున్న యూనియన్ బ్యాంక్ సింగరేణి యాజమాన్యం చేసిన సూచనల మేరకు సహజ మరణం చెందిన కార్మికులకు కూడా ఉచిత బీమా సౌకర్యాన్ని కల్పించాలని నిర్ణయించింది. యూనియన్ బ్యాంకులో కార్పోరేట్ శాలరీ అకౌంటు కలిగి ఉన్న కార్మికులు లేదా అధికారులు ఎవరైనా సరే మృతి చెందినట్లయితే వారికి పది లక్షల రూపాయల బీమా సౌకర్యాన్ని వర్తింప జేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సింగరేణి సంస్థకు బ్యాంకు యాజమాన్యం తెలియజేసింది. సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు డైరెక్టర్ పర్సనల్ మరియు ఫైనాన్సు శ్రీ గౌతమ్ పోట్రు ప్రత్యేక చొరవ ఫలితంగా యూనియన్ బ్యాంకు యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఇది అమలులోకి రానున్నట్లు బ్యాంకు యాజమాన్యం పేర్కొంది. 2024 లో రాష్ట్ర ప్రభుత్వం చొరవతో సింగరేణి కార్మికులకు ఉచిత కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని యూనియన్ బ్యాంకు అమలు జరిపింది.ఈ ఒప్పందానికి కొనసాగింపుగా సహజ మరణానికి కూడా 10 లక్షల రూపాయల బీమాను వర్తింపజేస్తూ నిర్ణయించినట్లు యూనియన్ బ్యాంకు అధికారులు పేర్కొన్నారు.ఇతర ఇన్సూరెన్స్ కంపెనీలలో 10 లక్షల బీమా పాలసీ తీసుకోవాలంటే కనీసం ఐదు వేలకు పైగా చెల్లించాల్సి ఉంటుంది. అయితే సింగరేణి యాజమాన్యం తీసుకున్న ప్రత్యేక చొరవ వల్ల ఒక్క పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా యూనియన్ బ్యాంకు సహజ మరణానికి 10 లక్షల బీమా పథకాన్ని అమలు జరిపింది. దీనిపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతున్నది.కాగా సింగరేణి సంస్థలో కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు జరుపుతున్న ఇతర బ్యాంకులు కూడా ఇదే విధంగా సహజ మరణానికి కూడా బీమా సౌకర్యాన్ని వర్తింప జేసే విధంగా సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకుంటోంది.

## ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 4, 2026:** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ ల తో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ఓటర్ల మ్యాపింగ్, బూత్ స్థాయి అధికారుల శిక్షణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి సాధించాలని, బూత్ స్థాయి అధికారులు మ్యాపింగ్ త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం జరిగేలా కృషి చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు శిక్షణ అందించాలని, బూత్ స్థాయి ఏజెంట్లకు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు శిక్షణ సంబంధిత మెటీరియల్ అందజేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల పోస్టులు ఖాళీగా ఉండకుండా చూసుకోవాలని, ఎక్కడైనా ఖాళీలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారులను నియమించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను తొందరగా పరిష్కరించాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమ సంబంధిత సిబ్బందికి శిక్షణ అందించడం జరిగిందని, జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతిని ధులతో బూత్ స్థాయి ఏజెంట్ల నియామకంపై సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 63 శాతం మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని, పోలింగ్ కేంద్రాల వారీగా కనీసము 50 శాతము మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సరిగా పనిచేయని బూత్ స్థాయి అధికారులను తొలగించడం జరిగిందని, వారి స్థానంలో కొత్త వారిని నియమించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# కళాశాల భవనంపై దూకిన యువతి

**కోదాడ, ఏప్రిల్ 04 (మీడియా టుడే)-:**

కోదాడ పట్టణంలోహృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. స్థానికంగా ఉన్న కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సివిల్ ఫైనల్ ఇయర్ చదువుతున్న బూరుగు మైనా(22) అనే విద్యార్థిని కళాశాల భవనం పై అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటనలో ఆమె తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో సహచర విద్యార్థులు, కళాశాల సిబ్బంది వెంటనే స్పందించి సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు, వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. విద్యార్థిని ఈ తీవ్ర నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. వ్యక్తిగత సమస్యలా? చదువులో ఒత్తిడా? లేదా ఇతర కారణాలేమైనా ఉన్నాయా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామానికి చెందిన మైనా ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. విద్యార్థులు తీవ్ర షాక్కు గుర య్యారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. విద్యార్థులపై పెరుగుతున్న మానసిక ఒత్తిడి, వ్యక్తిగత సమస్యలు ఇలాంటి ఘటనలకు దారితీస్తున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విద్యాసంస్థలు, తల్లిదండ్రులు విద్యార్థుల మానసిక స్థితిపై మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.



## జనావాసాల మధ్య డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం వెంటనే ఆపాలి

**-కేంద్ర మంత్రి బండి సంజయ్**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే , ఏప్రిల్ 04 :**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని సిర్సపల్లి సమీపంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ స్థలాన్ని కేంద్రమంత్రి బండిసంజయ్ సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుత డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వ్యతిరేకిసు _న్నామని స్పష్టంచేశారు .జనావాసాల మధ్యలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం సరికాదని, దీనివల్ల ప్రజలతో పాటు వన్యప్రాణులకు కూడా హాని కలుగుతుందనిఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టును ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని చూస్తోందని విమర్శించారు. హుజూరాబాద్ ప్రజలు చేపట్టిన ఆందోళనకు బీజేపీ పక్షాన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. తక్షణమే డంపింగ్‌యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్నిఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు .సీఎంకు చిత్తశుద్ధిఉంటే డంపింగ్ యార్డ్ స్థలాన్ని స్వయంగా పరిశీలించాలని సూచించారు. అలాగే రాష్ట్రంలో 6 గ్యారంటీలు" అమలు చేశామని చెప్పడం తప్పుదారి పట్టించే ప్రకటన అని పేర్కొన్నారుగ్యారంటీల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుగ్యారంటీల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు సవాల్ విసురుతూ, కేరళ మీడియాను తీసుకుని తెలంగాణలో పర్యటిద్దామని అన్నారు. అమలు చేసినట్లు నిరూపిస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమని తెలిపారు.మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం, తులం బంగారం, స్కూటీ, ఆసరా పెన్షన్లు రూ.4 వేలకు పెంపు, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, నిరుద్యోగులకు రూ.4 వేల భృతి, కౌలు రైతులు--రైతు కూలీలకు రైతు భరోసా వంటి హామీలు అమలు కాలేదని తాను నిరూపిస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి తన ఆరోపణలను తప్పు అని నిరూపించగలిగితే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమా అని ప్రశ్నించారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, కాంగ్రెస్ నాయకత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరిగిందని వ్యాఖ్యానించారు. కేరళలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై కూడా స్పందిస్తూ, అక్కడి ప్రజలు మరియు మీడియా తెలంగాణకు వచ్చి 6 గ్యారంటీల అమలుపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆయన సూచించారు.

## కార్పొరేషన్ గడ్డపై కాషాయ జెండా ఎగరాలి

**- కాంగ్రెస్ వంచనను ఎండగట్టండి - కేంద్ర సంక్షేమాన్ని చాటిచెప్పండి**

**- బీజేపీ జిల్లా ఇన్చార్జి బద్దం మహిపాల్ రెడ్డి పిలుపు.**



**మీడియా టుడే ఖమ్మం జిల్లా ప్రతినిధి**

రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కదలాలని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ఇన్చార్జి బద్దం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం నగరంలో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశం పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపింది. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు ఎటువంటి అంచనాలు లేకుండా, కేవలం గెలుపే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, ఈ వైఫల్యాలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని ఆయన కోరారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తీరును ప్రజలు గమనిస్తున్నారని, వారి అసలు రంగును బయటపెట్టాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకూ తీసుకెళ్లాలని మహిపాల్ రెడ్డి సూచించారు. దేశం మొత్తం మోదీ నాయకత్వాన్ని బలపరుస్తుంటే, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కాలయాపన చేస్తోందని విమర్శించారు. అభివృద్ధి అనేది కేవలం బీజేపీతోనే సాధ్యమని, కార్పొరేషన్ ఎన్నికల్లో క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజల మద్దతు కూడగట్టాలని ఉద్బోధించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పార్టీలకు గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని, ఇందుకోసం పార్టీ శ్రేణులన్నీ ఏకతాటిపైకి రావాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగి, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో బీజేపీ బలాన్ని నిరూపించాలని ఆయన ఆకాంక్షించారు. సంస్థాగత కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకుపోవడంతో పాటు, పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్తగా నియామకమైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర నాయకులు సన్నీ ఉదయ ప్రతాప్ , వాకధాని పుల్లారావు యాదవ్, గల్లా సత్యనారాయణ, గోంగూర వెంకటేశ్వరరావు, ఇవి రమేష్, రుద్ర ప్రదీప్, నున్న రవికుమార్ , విజయరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, నాయుడు రాఘవరావు, తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## గడ్డిపల్లి ఫంక్షన్ హాల్ లో విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి


**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 4)**



మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామంలోని నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్లో శుక్రవారం సాయంత్రం పని చేస్తుండగా కార్మికుడు అనంతు లింగయ్య (48) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.లింగయ్య మరణంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు లింగయ్య కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు అంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 4:**



రాయికల్ మండలం సింగరావుపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో జగిత్యాల మండలం లింగంపేట్ కు చెందిన సిరికొండ చంద్రశేఖర్ (25) మృతి చెందడని ఎస్సై సుధీర్ రావు తెలిపారు. పోలీస్ కథనం ప్రకారం....చంద్రశేఖర్ తన తల్లి గంగుతో కలిసి శుక్రవారం రాయికల్ మండలం తాట్లావాయిలో జరిగిన రాములోరి జాతరకు వచ్చి.. తిరిగి లింగంపేటకు వెళ్లారు. చంద్రశేఖర్ మళ్ళీ జాతరకు వెళ్లి వస్తానని చెప్పి తాట్లవాయి వచ్చి....రాత్రి తిరిగి వెళ్తుండగా అయోధ్య వద్ద ద్విచక్రవాహనంలో పెట్రోల్ అయిపోయింది. అయోధ్యలో ఉన్న మిత్రుడు చరణ్ ఇంటికీ వెళ్లి బుల్లెట్ బండి తీసుకోని అతి వేగంగా లింగంపేట్ వెళుతుండగా సింగరావుపేట శివారు ప్రాంతంలో చెట్టుకు ఢీ కొట్టాడు. తలతో పాటు ఇతర భాగాలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడి అక్కడికే మృతి చెందాడని...మృతిడి తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు అన్ సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గ్రామీణ వైద్యునికి సన్మానం

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 4:**



రాయికల్ పట్టణంలోని బస్టాండ్ లో ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొనగా కాశిరెడ్డి నారాయణరెడ్డి అను వ్యక్తి అక్కడే స్పృహ కోల్పోగా... అటువైపు వెళుతున్న ఆర్ఎంపీ వైద్యులు పిప్పోజి మహేందర్ బాబు గమనించి సిపిఆర్ చేసి స్పృహలోకి తెచ్చారు. వెంటనే మెరుగైన వైద్యం కోసం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ అనిల్ సమయానికి సిపిఆర్ చేయడం వల్ల అతను బ్రతికాడని ఆర్ఎంపిని మహేందర్ బాబును అభినందించారు. సమయస్ఫూర్తి చూపిన మహేందర్ బాబును శనివారం మండల ఆర్ఎంపి పి.ఎం.పి అధ్యక్షులు చెలిమెల మల్లేశం అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి రొట్టె శ్రీధర్, కోశాధికారి మహమ్మద్ సమీర్, గౌరవ అధ్యక్షులు ఖడ్గం శ్రీను, కార్యవర్గ సభ్యులు బైరి సుకేష్, భోగ రాము తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లే

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మార్కూక్ కరుణాకర్ రెడ్డి**



**మార్కూక్ ఏప్రిల్ 4 (మీడియా టుడే)**

-గజ్వేల్లోని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడిని మార్కూక్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.శనివారం మార్కూక్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు శనివారం ఉదయం ర్యాలీగా క్యాంప్ కార్యాలయానికి వెళ్లి ఫర్నిచర్ ధ్వంసం చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విభేదాలు సహజమని, అయితే హింసాత్మక దాడులు ప్రజాస్వామ్య వ్యవస్థపై నేరుగా దాడి చేసినట్లేనని పేర్కొన్నారు.కేసీఆర్ను రాజకీయంగా ఎదుర్కోలేక కార్యాలయాలపై దాడులు చేస్తున్నారు. ఇది కార్యాలయంపై దాడి కాదు, ప్రజాస్వామ్యంపై దాడి. ప్రజలు ఇచ్చిన తీర్పును జీర్ణించుకోలేక ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారు” అని విమర్శించారు. “దాడులకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం. బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడరు... దాడులకు దాడులతోనే సమాధానం ఇస్తాం” అని హెచ్చరించార ్.దాడికి బాధ్యులైన వారిపై వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని, పోలీస్ శాఖను డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా క్యాంప్ కార్యాలయాల వద్ద భద్రతను మరింత బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఈనెల 8వ తారీఖున చలో హైదరాబాద్

**-భూ నిర్వాసితుల కమిటీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం**

**మీడియా టుడే ఖమ్మం జిల్లా ప్రతినిధి :**

వెలుగుమట్ల లో ఇల్లు కోల్పోయిన వారికి అక్కడే ఇంటి స్థలం పట్టాలు, తో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ జరిగే ధర్నా కార్యక్రమానికి బాధితులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరు మధు పిలుపునిచ్చారు. భూ నిర్వాసితుల కమిటీ, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ప్రదర్శన కు పర్మిషన్ లేదని పోలీసులు అడ్డగించటం దుర్మార్గమైన చర్య గత మూడు రోజుల క్రితమే చట్టపరంగా పర్మిషన్ పెట్టినప్పటికీ ఎటువంటి కారణం చూపకుండా క్యాన్సిల్ చేయటం అధికార దుర్వినియోగం కింద వస్తుందని ఇది ప్రజాస్వామ్య విరుద్ధ చర్యని ఆయన అన్నారు కాలయాపన చేయకుండా ఇండ్లు కోల్పోయిన అందరికీ ఇండ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలని దశలవారీగా ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఇచ్చిన పట్టాల్లో కూడా 80% వేరే వారికి కట్టబెట్టారని విమర్శించారు ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం అయినా ఇవ్వటం లేదు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు భక్త రామదాసు కళాక్షేత్రం దగ్గర జరిగిన నిరసన కార్యక్రమంలో నిర్వాసితుల కు మద్దతుగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు సి వై పుల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్ల కూల్చి తీరని అన్యాయం చేసిందని ఇండ్లు కోల్పోయిన వారందరికీ పట్టాలు ఇళ్ల స్థలాలు వచ్చేంతవరకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అండగా ఉంటుందని నిర్వాసితులకు న్యాయం జరిగేంత వరకు పోరాడదామని పిలుపునిచ్చారు సిపిఎం ఖమ్మం నగర నాయకులు మీరా మాట్లాడుతూ వెలుగుమట్ల పేదల ఇండ్లు కూల్చిన దగ్గరనుంచి మా పార్టీ పోరాడుతుందని




వారికిఅండగా కలెక్టర్ ఆఫీస్ దగ్గర కూడా పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించామని భవిష్యత్తులో నిర్వాసితులు చేస్తున్న పోరాటానికి మా పార్టీ అండగా ఉంటుందని దాంతో పాటు ఉద్యమాల్లో కూడా పాల్గొంటుందని ఆయన తెలియజేశారు, ఈనెల 8వ తారీఖున జరిగే కార్యక్రమంలో రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు, ప్రజల ప్రజాస్వామి కవాదులు అందరూ పాల్గొని నిర్వాసితులకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకులు రాజేంద్రప్రసాద్ డివిజన్ కార్యదర్శి కోల లక్ష్మీనారాయణ పాలేరు డివిజన్ కార్యదర్శివెంకటరామిరెడ్డి ఎం గిరి ఎస్కే కాసిం ప్రకాష్ మోహన్ రావు రమేష్ జయమ్మ రమాదేవి లావణ్య ఉదయ్ కిరణ్ శ్రీను అమిత్ భాష సాయి నాడు రాము రవి, సి వై పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా యస్‌బిఐటి కళాశాల వార్షికోత్సవం

**-ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసాచార్యులు**

**-ప్రతి విద్యార్థికి ప్లేస్మెంట్ కల్పించడమే మాలక్ష్యం కళాశాల చైర్మన్ గుండా కృష్ణ.**




మీడియా టుడే ఖమ్మం జిల్లా ప్రతినిధి :- ఖమ్మం యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం వేడుకగా జరిగాయి. విద్యార్థులు వారి బిజీబిజీ జీవితాన్ని కొంచెంసేపు వీడి ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసాచార్యులు హాజరై విద్యార్థులకు ప్రేరణతో కూడిన సందేశాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగితే దేనినైనా సాధించవచ్చన్నారు. విద్యార్థులు తెల్లవారుజామునే నిద్రలేచి ప్రణాళిక ప్రకారం విద్యను అభ్యశించాలన్నారు. కళాశాలలో ఉపాధ్యాయులు బోధించే పాఠాలు ఎంత ముఖ్యమో సమాజంలో జరిగే సంఘటనలు కూడా విద్యార్థి ఎదుగుదలకు అంత ముఖ్యమని అన్నారు. సమాజంలో జరిగే సంఘటనల ద్వారా మంచిని తీసుకొని చెడుని విసర్జించాలని సూచించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం యస్.బి.ఐ.టి. కళాశాలలో మహానగరాల కళాశాలలకు దీటుగా విద్యాభోదన కొనసాగుతుందని దీనికి తమ కళాశాల విద్యార్థులు సాధిస్తున్న ప్లేస్మెంట్ సాక్ష్యం అన్నారు. గత 3 సంవత్సరాలుగా తమ కళాశాల నూటికి నూరు శాతం ప్లేస్మెంట్స్ సాధిస్తుందని తెలిపారు. దీని వల్ల తమ కళాశాలకు ప్రతిష్టాత్మకమైన అటానమస్ హోదా లభించిందని అన్నారు. యస్.బి.ఐ.టి.లో రాష్ట్రంలోని పలు కళాశాలల కంటే మిన్నగా విద్యార్థులు ప్లేస్మెంట్స్ సాధిస్తున్నారని దీనికి కళాశాల యాజమాన్యం ఐ.బి.యమ్. ఐ.సి.టి.సి., క్యాప్ జెమినీ, వర్ట్యూసా వంటి కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకొని ఆయా కంపెనీల ద్వారా విద్యార్థులకు అవసరమైన శిక్షణను పలు విభాగాలలో అందిస్తున్నట్లు తెలిపారు. దీని వల్ల వారు నిర్వహించే డ్రైవ్లో తమ విద్యార్థులు ఎక్కువ శాతం ఎంపిక అవుతున్నారని వివరించారు. ఇది తమకు ఎంతో గర్వకారణమని తెలిపారు.


**కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి మట్లాడుతూ** విద్యార్థులకు ప్లేస్మెంట్స్ అందించేందుకు తమ కళాశాలలో ప్రత్యేకమైన టి.పి.ఒ. విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విభాగం విద్యార్థులకు ప్లేస్మెంట్స్ లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. కళాశాల వైస్చైర్మన్ కె. శ్రీచైతన్య మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరైన యస్.బి.ఐ.టి. కళాశాల కీర్తిని మరింత ఇనుమడింప చేసేలా విద్యార్థులు నడుచుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥. జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తాము అందిస్తున్న శిక్షణ వల్ల విద్యార్థులు అనేక మంది ఐ.టి. కంపెనీలు సైతం ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇచ్చే స్థాయిలో ఉన్నారని ఇది తమకు ఎంతో గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**-ఎకరాకు 20వేలు నష్టపరిహారం అందించాలి - మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 4:**

రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని దావనపల్లి గ్రామంలో బాదిత కుటుంబాలను శనివారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు. అనంతరం రాయికల్ పట్టణంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న మామిడి పంటల రైతులను ఆదుకోవాలని అన్నారు. ఎకరం ఉన్న రైతులకు 6వేలు ఇస్తున్నారు...ఎకరం పైబడిన రైతులకు కూడా అందజేయాలని అన్నారు. రాయికల్ మార్కెట్లో మొక్కజొన్న మొత్తం నిండిపోయింది ఇంతవరకు కొనుగోలు కేంద్రం ప్రారంభించబడలేదు. ఇప్పటికి ఒక ఇబ్రహీంపట్నంలో కోనుగోలు కేంద్రం ప్రారంభించగా ఇంకా తూకం ఆరంభించలేదు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20,000 పరిహారం ఇవ్వాలని... రైతు బీమా పథకం అంక్షలు లేకుండా అందరికి అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపి రాజిరెడ్డి, కొయ్యడి మహిపాల్, గంగాధర్, హరీష్ రావు, మండ రమేష్, బత్తిని భూమయ్య, మహేందర్ గౌడ్, మోబీన్ తదితరులు పాల్గొన్నారు.





# నా కల నిజమైంది

కన్నడ సొగసరి రుక్మిణి వసంత్‌కు కెరీర్‌లో బ్రేక్ రావడానికి కాస్త సమయం పట్టింది. అయితే రెండేళ్ల క్రితం వచ్చిన కన్నడ చిత్రం 'సప్తసాగరాలు దాటి' ఆమె సినీ ప్రయాణాన్ని పూర్తిగా మలుపు తిప్పింది. ఈ చిత్రంలో ఆమె అభినయానికి మంచి ప్రశంసలు దక్కాయి. దాంతో వరుస అవకాశాలు వెల్లువెత్తాయి. ఇప్పుడీ భామ చేతిలో ఉన్నవన్నీ భారీ చిత్రాలే. 'కాంతార చాప్టర్-1'లో ఈ భామ కనకావతి అనే పాత్రను పోషిస్తున్నది. ఇటీవలే ఆమె ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. తాజా ఇంటర్వ్యూలో 'కాంతార చాప్టర్-1' సినిమా గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది రుక్మిణి వసంత్. చిత్ర హీరో, దర్శకుడు రిషబ్‌శెట్టి సినిమా కోసం తనను సంప్రదించినప్పుడు ఆనందానికి అవధులు లేకుండా పోయానని, తన కల నిజమైందనే భావన కలిగిందని రుక్మిణి వసంత్ పేర్కొంది. "కాంతార చాప్టర్-1' నా కెరీర్‌లో చాలా ప్రత్యేకం. చిత్రబృందం కోరిక మేరకు సినిమాలో నేను నటిస్తున్న విషయం కానీ, నా పాత్ర గురించి కానీ ఎక్కడా మాట్లాడలేదు. ఆ విషయాన్ని ఓ రహస్యంగా దాచి ఉంచాను. కొద్ది రోజుల క్రితమే విడుదలైన ఫస్ట్‌లుక్‌తో నా పాత్ర గురించి అందరికీ తెలిసింది' అని రుక్మిణి వసంత్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ భామ తెలుగులో ఎన్టీఆర్ సరసన 'డ్రాగన్' చిత్రంలో నటిస్తున్నది. తమిళంలో 'మదరాసి', కన్నడంలో యష్ 'టాక్సిక్'లో నాయికగా నటిస్తున్నది.



# దిండు మారితే కలత నిద్రే..

శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్ ఎక్కడికెళ్లినా తనతోపాటు ఓ దిండుని కూడా తీసుకెళ్తుంటారు. ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారిన సందర్భాలు చాలా ఉన్నాయి. అసలు జాన్వీ తనతోపాటు దిండును తీసుకెళ్లడానికి ఏమైనా ప్రత్యేకమైన కారణాలున్నాయా? అనే అంశంపై పలు కథనాలు కూడా వెలువడ్డాయి. రీసెంట్‌గా ఈ విషయంపై జాన్వీ స్పందించారు. 'నాకు పిల్లో ఫోబియో ఉంది. నా షూటింగులు రకరకాల ప్రదేశాల్లో జరుగుతుంటాయి. ఒక్కోసారి నైట్ అక్కడే స్టే చేయాల్సొస్తుంది. అలాంటి సందర్భాల్లో ఏ దిండు పడితే ఆ దిండును తలకింద వేసుకొని పడుకోలేను. కేవలం నా దిండుపై పడుకుంటేనే నాకు నిద్ర వస్తుంది. దిండు మారితే ఇక ఆ రాత్రంతా కలత నిద్రే. అందుకే తోడుగా దిండు తీసుకెళ్తుంటా. ఈ ఫోబియా నా చిన్నప్పట్నుంచీ ఉంది. ఇందులోంచి బయట పడేందుకు చాలాసార్లు ప్రయత్నించా. ప్రయత్నించిన ప్రతిసారీ నిద్రకు దూరమయ్యా.' అంటూ వాపోయారు జాన్వీ కపూర్. ఇక ఈ స్టేట్‌మెంట్ విన్న నెటిజన్లు.. 'కొత్త దిండు కొనుక్కోవచ్చుగా?', 'నీ ప్రొడ్యూసర్లు కొత్త దిండ్లు కూడా కొనలేరా?' అంటూ కామెంట్లు పెట్టేస్తున్నారు.



## అందరు యాక్టర్లతో
# కలిసి కనిపిస్తా..

చాలా మంది స్టార్లున్న సినిమాలో భాగం కావడం, వారితో స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా థ్రిల్లింగ్‌గా ఉందని చెప్పింది. అంతేకాదు కూలీ ఆసక్తికర కథనంపై ప్రశంసలు కురిపించింది. హై ఆక్టేన్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో ఆసక్తికరమైన కథలో కీలకంగా సాగేలా ఉండబోతుందన్నది. ఇక లోకేశ్ కనగరాజ్ ఇంటెన్స్ స్టోరీ టెల్లింగ్, తలైవా స్క్రీన్ ప్రెజెంటేషన్ కూలీని బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా నిలుపబోతున్నాయని ఇప్పటివరకు వచ్చిన అప్‌డేట్స్ చెబుతున్నాయి. గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో సత్యరాజ్, మహేంద్రన్, అక్కినేని నాగార్జున, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్‌కీలక పాత్రలు

# ఆత్మగౌరవాన్ని అక్కడ వెతకొద్దు

అందానికి పర్యాయపదం ఐశ్వర్యారాయ్ అనేవారు ఒకనాటి యువత. ఇప్పుడు ఆమెలో పరిపూర్ణత కనిపిస్తున్నది. ఆమె మాటల్లో భావితరాలపై బాధ్యత వినిపిస్తున్నది. రీసెంట్‌గా సోషల్ మీడియా వినియోగం గురించి ఆమె అద్భుతంగా మాట్లాడారు. 'సోషల్ మీడియాలో వచ్చే లైక్స్, కామెంట్లు, షేర్లు మనలోని ఆత్మవిశ్వాసాన్ని ప్రపంచానికి చూపవు. నా దృష్టిలో సాంఘిక మాధ్యమానికి, మానసిక వత్తిడికి మధ్య పెద్ద తేడా లేదు. వయసుతో నిమిత్తం లేకుండా అందరూ ఈ మహమ్మారికి బానిసలవుతున్నారు. ఒక తల్లిగా నాకు ఈ విషయంపై ఆందోళనగా ఉంది. దయచేసి ఆత్మగౌరవాన్ని సామాజిక మాధ్యమాల్లో వెతకొద్దు.. అది కచ్చితంగా అక్కడ దొరకదు. దాన్ని దాటి ప్రపంచాన్ని గమనించండి. అప్పుడు తెలుస్తుంది ఆత్మగౌరవం అంటే ఏంటో. ఆత్మవిశ్వాసంలోనే ఉంటుంది నిజమైన అందం. దాన్ని ఎక్కడో వెతక్కండి. అది మనలోనే ఉంటుంది.' అంటూ చెప్పుకొచ్చారు ఐశ్వర్యారాయ్.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103